
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 10, అక్టోబర్ 2025 16 పేజీలు



## విద్యార్థులు టెక్నాలజీ కోర్సుల ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

భువనగిరి రూరల్ అక్టోబర్ 9 ప్రభాతవార్త

వివిధ సాంకేతిక కోర్సులలో శిక్షణ

2లో...

# ఆశలు.. ఆవిరి

## స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే






- జీవో నెంబర్ 9 పై స్టే విధింపు
- హైకోర్టులో రెండు రోజులుగా కొనసాగిన విచారణ
- హైకోర్టు స్టే తో ఆరువారాల పాటు నిలిచిపోనున్న ఎన్నికలు
- కౌంటర్ దాఖలకు ప్రభుత్వానికి ఆరు వారాల గడువు
- పొద్దునే నామినేషన్ దాఖలు
- సాయంత్రానికి ఎన్నికల ప్రక్రియకు బ్రేకులు
- ఉసూరుమంటున్న ఆశావాహులు
- ఆగిపోనున్న ఎన్నికల హడావిడి

భువనగిరి/నడిగూడెం,(సూర్యాపేట), అక్టోబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి రేపిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రిఒక్కసారిగా నిలిచిపోయింది. ఉదయం నుంచి నామినేషన్‌హడావుడి కొనసాగుతుండగా, సాయంత్రానికి హైకోర్టు తీర్పురావడంతో అభ్యర్థుల ఆశలు అడియాశలయ్యాయి. ఆరువారాలపాటు ఎన్నికల ప్రక్రియ నిలిచిపోనుండటంతోరాజకీయ వర్గాలు షాక్లో మునిగిపోయాయి.

### హైకోర్టు స్టేతో స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేకులు...

జిల్లా వ్యాప్తంగా ఉత్కంఠగా ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఊహించని మలుపు తీసుకున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడి, నామినేషన్ల దాఖలు ప్రారంభమైన రోజే, హైకోర్టు జోక్యం చేసుకోవడంతో మొత్తం ఎన్నికల ప్రక్రియపై పెద్ద అనిశ్చితి నెలకొంది.

2లో..




2లో..

## అకస్మాత్తుగా రైస్ మిల్లులో ప్రత్యక్షమైన సివిల్ సప్లై రాష్ట్ర కమిషనర్

- సివిల్ సప్లై నిర్వహణ తీరుపై ఆరా
- ధాన్యం కొనుగోళ్ల ను సమర్ధవంతంగా నిర్వహించాని ఆదేశాలు
- ధాన్యం కొనుగోలు కేంద్రం,ఎఫ్ సి ఐ గోదాం తో పాటు ఎం ఎల్ ఎస్ పాయింట్ల తనిఖీలు
- సీఎంఆర్ దిగుమతుల్లో ఇబ్బందులు పడుతున్నామన్న మిల్లర్లు
- బోనస్ బకాయిలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ
- సివిల్ సప్లై శాఖను అభినందించిన కమిషనర్

భువనగిరి, ప్రభాతవార్త

రాష్ట్ర సివిల్ సప్లై శాఖలో నూతన ఒరవడికకు శ్రీకారం చుట్టిన కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆకస్మిక పర్యటనతో జిల్లాలోని ధాన్యం కొనుగోలు వ్యవస్థలో కొత్త చైతన్యం నెలకొంది. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు రైస్ మిల్లులు, కొనుగోలు కేంద్రాలు, ఎఫ్‌సీఐ గోదాములు, ఎంఎల్ఎస్ పాయింట్లను ఆయన తక్షణమే తనిఖీ చేయడంతో స్థానిక



## పాఠశాల విద్యార్థుల సంక్షేమం, భద్రతకు అత్యంత ప్రాధాన్యం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 9:

పాఠశాల విద్యార్థుల సంక్షేమం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పాఠశాలల విద్యార్థుల పట్ల ప్రత్యేకించి విద్యార్థుల భద్రత పట్ల ఎవరు నిరక్ష ్యం వహించిన సహించేది లేదని అన్నారు. గత నెల 4 న నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న మాస్టర్ మైండ్స్ పాఠశాలలో బస్సు కిందపడి మృతి చెందిన చిన్నారి జశ్విత కేసు విషయం బాధాకరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ మాస్టర్ మైండ్స్ పాఠశాల సంఘటన పై విచారణ సందర్భంగా యాజమాన్యం నిరక్ష ్యం స్పష్టంగా తేలిందని, ముఖ్యంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తనిఖీలో కూడా బస్సు ఫుట్ బోర్డు ఎత్తుగా ఉండడం,

2వ పేజీలో..

## ఆశలు ఆవిరి

### (మొదటి పేజీ తరువాయి..)

జీవో నెంబర్ 9పై దాఖలైన పిటిషన్లపై విచారణ అనంతరం హైకోర్టు స్టే ఆర్డర్ జారీ చేయడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలపై ఆరువారాల పాటు నిలుపుదల అమలులోకి వచ్చింది.

**జీవో నెంబర్ 9 వివాదానికి కేంద్రబిందువు..**

బీసీ రిజర్వేషన్ల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్.9 ఈసారి ప్రధాన వివాదాంశంగా మారింది. ఈ జీవోలో రిజర్వేషన్ శాతం కేటాయింపు విధానంపై పలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, పలు పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్లలోరాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని 243(దీ) ఆర్టికల్‌ను ఉల్లంఘించిన్నదటూ వాదనలు వినిపించగా, హైకోర్టు ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని భావించింది. హైకోర్టు ప్రభుత్వం నుంచి కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ ఆరు వారాల గడువు మంజూరు చేసింది. అప్పటి వరకు ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ తాత్కాలిక స్టే ఇచ్చింది.

**పొద్దునే నామినేషన్లు , సాయంత్రానికి షాక్...**

జిల్లా వ్యాప్తంగా గురువారం ఉదయం నుంచి అభ్యర్థులు తమ అనుచరులతో కలిసి నామినేషన్లు దాఖలు చేయడానికి తరలివచ్చారు. వివిధ మండల కేంద్రాల్లో హెల్ప్‌డెస్కుల వద్ద రద్దీగా కనిపించిన అభ్యర్థులు, సాయంత్రానికి మాత్రం షాక్‌లో మునిగిపోయారు. హైకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఎన్నికల అధికారులు ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశాలు అందుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రక్రియ మొదలై కొన్ని గంటల్లోనే ఇలా నిలిచిపోవడం అనుకోని పరిణామని పలువురు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**న్యాయపరమైన పోరాటానికి సిద్ధం..**

హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం న్యాయపరమైన మార్గాల్లో పోరాడేందుకు సిద్ధమవుతోంది. ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కలగకుండా ప్రయత్నాలు కొనసాగుతాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. బీసీ రిజర్వేషన్ల అంశం న్యాయపరంగా సున్నితమైనదని, తగిన ఆధారాలతో కోర్టులో వాదనలు వినిపించనున్నట్లు సమాచారం.

**ఉసూరుమంటున్న ఆశావాహులు..**

మండల పరిషత్, జిల్లా పరిషత్ స్థానాల్లో పోటీకి సిద్ధమైన అభ్యర్థులు ఇప్పుడు హైకోర్టు స్టేతో సందిగ్ధంలో పడ్డారు. నామినేషన్ దాఖలు చేయకముందే ఖర్చులు పెట్టినవారు, ప్రాచార ఏర్పాట్లు ప్రారంభించినవారు ఇప్పుడు ఏమవుతుందోనని తలలుపట్టుకుంటున్నారు. పది రోజులు కష్టపడి అన్ని ఏర్పాట్లు చేసుకున్నాం, ఈ తీర్పుతో మళ్లీ ఆరువారాల గ్యాప్. రాజకీయ ఉత్సాహం మొత్తం తగ్గిపోయిందనినామినేషన్ల ప్రక్రియకు సిద్ధమైన పలువురు అభ్యర్థులు ప్రభాతవార్తతో వాపోయారు. ఎన్నికల నిర్వాహకుల్లో అయోమయం.. హైకోర్టు స్టేతో జిల్లా ఎన్నికల అధికారులు కూడా ఇబ్బందిలో పడ్డారు. ఎన్నికల సిబ్బంది, పోలింగ్ కేంద్రాలు, భద్రతా ఏర్పాట్లు అన్నీ సిద్ధంగా ఉండగా, ఒక్క ఆదేశంతో అన్ని ప్రక్రియలు నిలిచిపోయాయి. కలెక్టర్లు, ఆర్వోలు తదితరులు రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల కోసం వేచి చూస్తున్నారు.

**ఎన్నికలపై హైకోర్టు తీర్పు తీవ్ర ప్రభావం ...**

ఈ స్టే నిర్ణయం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభావం చూపనుంది. రాబోయే ఆరు వారాలపాటు రాజకీయ చర్చలు, లెక్కలు కొత్త మలుపులు తీసుకోవడం ఖాయం. స్థానిక సంస్థల ఎన్నికలపై నెలకొన్న న్యాయపరమైన ఆటంకం అభ్యర్థుల ఆశలకు తాత్కాలికంగా బ్రేకులు వేసింది. హైకోర్టు తుది తీర్పు వచ్చే వరకు రాజకీయ రంగం అంతా నిరీక్షణ మూడ్‌లోకి వెళ్లిపోయింది.

## అకస్మాత్తుగా రైస్ మిల్లులో ప్రత్యక్షమైన సివిల్ సప్లై రాష్ట్ర కమిషనర్

### (మొదటి పేజీ తరువాయి..)

అధికారుల్లో కలవరం చెలరేగింది. తనిఖీల సమయంలో కమిషనర్ ప్రతి విభాగాన్నీ పద్ధతిగా పరిశీలించారు. ధాన్యం నిల్వల్లో తేమ శాతం సక్రమంగా నమోదవుతున్నదా, రైతులకు తక్షణ చెల్లింపులు జరుగుతున్నాయా, రవాణా ఏర్పాట్లు సమయానికి ఉన్నాయా వంటి అంశాలపై ఆయన ఆరా తీశారు. తొలత వలిగొండ మండలం నాగారం గ్రామంలోని వాసవి రైస్ ఇండస్ట్రీని ఆకస్మిక తనిఖీ చేయడానికి సంబంధిత శాఖల అధికారులకు ఎటువంటి సమాచారం చేరకుండానే కమిషనర్ ప్రత్యక్షమయ్యారు. వాస్తవంగా వాసవి రైస్ మిల్లులో రికార్డుల నిర్వహణ తీరుతోపాటు ధాన్యమును దిగుమతి చేసుకొని సీఎంఆర్ ను సకాలంలో ప్రభుత్వానికి ఎగుమతి చేయడం పట్ల కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు .గత ఖరీఫ్ సీజన్ సంబంధించిన ధాన్యానికి సంబంధించిన సిఎంఆర్ ను ఎగుమతి చేయడంతో పాటు రబీ సీజన్ కు సంబంధించిన సీఎంఆర్ ఎగుమతి చేయడంలో 65 శాతానికి చేరుకోవడం పట్ల కమిషనర్ మిల్లి యజమాని కర్ణాకర్ ను అభినందించారు.

**రైతు ధాన్యం విలువ తగ్గకూడదు...**

పండించిన ధాన్యానికి రైతుకు రావలసిన న్యాయమైన ధర ఇవ్వాలని. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కన్నా తక్కువకు కొనుగోలు జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా, రైతులు కేంద్రాల వద్ద ఎక్కువసేపు ఎదురుచూడకుండా సకాలంలో కొనుగోలు పూర్తి చేయాలని ఆదేశించారు.

**మిల్లర్ల సమస్యలకు స్పందన..**

పర్యటన సందర్భంగా మిల్లర్లు కమిషనర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. సిఎంఆర్ సరఫరాలో జాప్యం, రవాణా సదుపాయాల లోపం, విద్యుత్ ఖర్చులు పెరగడం, బోనస్ బకాయిలు విడుదల కాకపోవడం వంటి అంశాలపై కమిషనర్ దృష్టికి తీసుకుపోయారు .దీనిపై కమిషనర్ మిల్లర్లను ప్రభుత్వం భాగస్వాములుగా భావిస్తోందని,మీ సమస్యలు పరిష్కారం దిశగా ముందుకు వెళ్తాం,బోనస్ బకాయిల విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకుంటాని హామీ ఇచ్చారు.

**ఫీల్డ్ అధికారుల్లో కొత్త ఉత్సాహం..**

కమిషనర్ పర్యటన తర్వాత ఫీల్డ్ అధికారుల్లో ఒక కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. రికార్డుల నమోదు, గోదాముల నిర్వహణ వంటి అంశాలపై సివిల్ సప్లై శాఖ కమిషనర్ ఆరా తీసి అందుకు సంబంధించిన సివిల్ సప్లై శాఖ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు .రాష్ట్రవ్యాప్తంగా సమీక్షకు సిద్ధం..యాదాద్రి పర్యటనతో ప్రారంభమైన ఈ తనిఖీలను త్వరలోనే ఇతర జిల్లాలకు కూడా విస్తరించనున్నట్లు కమిషనర్ సూచించారు. నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో కూడా ఇలాంటి ఆకస్మిక పర్యటనలు ఉండనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

**శాఖను అభినందించిన కమిషనర్..**

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని వలిగొండ మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు నిమిత్తం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం తో పాటు నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఎఫ్సీఐ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గోదామును కమిషనర్ ఆకస్మికతనిఖీలు చేశారు . పరస ప్రాంతా లుశుభ్రంగా ఉండటం, ఎఫ్‌సీఐ సమన్వయం మెరుగ్గా సాగడం పట్ల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది కృషితోనే సివిల్ సప్లై వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని, ఇలాంటి క్రమశిక్షణ కొనసాగాలని ఆయన ప్రశంసించారు. ఆయన వెంట సివిల్ సప్లై శాఖ విజిలెన్స్ కమిషనర్ శశిధర్ రాజు, డీఎస్పి వెంకటేశం, సివిల్ సప్లై శాఖ డిఎం హరికృష్ణ ,డిఎస్ఓ రోజా రాణి, ఏఎస్ఓ సురేష్ రెడ్డి సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ బాలమణి తదితరులు ఉన్నారు



## విద్యార్థులు టెక్నాలజీ కోర్సుల ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు

### (మొదటి పేజీ తరువాయి..)

పొందడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. గురువారం భువనగిరి మండలం కేంద్రంలో ఐటిఐ కళాశాలలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ని పరిశీలించారు. ఏటీసి సెంటర్ లోఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని, ఏ ఏ కోర్సులలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి శ్రద్ధ తో ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి రాబోయే కాలంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయనితెలిపారు తెలిపారు. డిగ్రీ ఇతర చదువులతో పాటు సాంకేతిక విద్య ద్వారా ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ప్రైవేటు ఉద్యోగాలు కూడా పొందవచ్చని సూచించారు. ఏటీసీలో శిక్షణ పొంది వారు భవిష్యత్ లో ఉన్నత స్థానానికి చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థుల సంక్షేమం, భద్రతకు అత్యంత ప్రాధాన్యం

### (మొదటి పేజీ తరువాయి..)

బస్సులో ఆయా లేకపోవడం, గ్రిల్స్ లేకపోవడం, పాఠశాల గ్రౌండ్లో విద్యార్థులు తిరుగుతున్నప్పటికీ బస్సు డ్రైవర్ నిరక్ష ్యంగా బస్సు నడపడం వంటి అంశాలు విచారణలో దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అందువల్లనే మాస్టర్ మైండ్స్ పాఠశాలను సీజ్ చేయడం జరిగిందని, అయితే పాఠశాలలో చదివే విద్యార్థులకు నష్టం జరగకూడదన్న ఉద్దేశంతో మానవతా దృక్పథంతో నోటీసులు జారీచేసి పాఠశాలను తాత్కాలికంగా మాత్రమే సీజ్ చేయడం జరిగిందని, అంతేకానీ ఎలాంటి కక్ష సాధింపు చర్య కాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో జిల్లా యంత్రాంగం పారదర్శకంగా ఉందని తెలిపారు. జిల్లా పాలనాధికారిగా, ఒక తల్లిగా తీసుకున్న ఈ చర్య పై తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు, ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ సైతం ఆలోచించాలన్నారు. పాఠశాలల్లో జరిగే ఇలాంటి సంఘటనలను తల్లి దండ్రులు కూడా తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మాస్టర్ మైండ్స్ పాఠశాల బస్సు సంఘటన విషయంలో హైకోర్టు పూర్వాపరాలను పరిశీలించిన మీదట పాఠశాల యాజమాన్యంపై కొత్తగా చర్యలు తీసుకొనే స్వేచ్ఛను జిల్లాయంత్రాంగానికి ఇస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. మాస్టర్ మైండ్స్ పాఠశాల ఉదంతాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, విద్యార్థుల భద్రత దృష్ట్యా త్వరలోనే జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఆడిట్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

## రచ్చకెక్కిన అధికారపార్టీ విభేదాలు....

### హుజూర్నగర్ లోని ఒక దాబాలో నాయకుల రభస...?

### సీనియర్ నాయకుడు యువ నాయకుడు మధ్య మాటకు.... మాట..

### సోషల్ మీడియాలో వైరల్ అయిన నాయకుల మధ్య వివాదం

హుజూర్నగర్ (గరిడేపల్లి), అక్టోబర్ 9, ప్రభాతవార్త :

## నువ్వెంత... అంటే... నువ్వెంత

నియోజకవర్గం కేంద్రమైన హుజూర్నగర్ పట్టణంలో ఒక మండలానికి చెందిన అధికార పార్టీ నాయకుల మధ్య వివాదం జరిగింది.... ఒక దశలో నువ్వెంత అంటే నువ్వెంత.... అనే స్థాయిలో అధికార పార్టీ నాయకుల మధ్య గొడవ జరిగినట్లు సమాచారం. బుధవారం స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సమన్వయ కమిటీల సభ్యులతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన అధికార పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు ఇతర నాయకులు సానుభూతిపరులు హాజరయ్యారు. ఒక మండలం సమన్వయ కమిటీ సభ్యులతో, విడివిడిగా, గ్రూప్ సభ్యులందరికీ కలిసి మంత్రి సమావేశ నిర్వహించారు. ఈ సమావేశాలు వాడివేడిగా సాయంత్రం వరకు జరిగాయి.. ఈ సమయంలో రాష్ట్ర హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలకు స్టే ఇచ్చినట్లు వార్తలు రావడంతో మండలాలకు చెందిన నాయకులంతా వెళ్లిపోయారు. నేరేడుచర్ల మండలానికి చెందిన కొంతమంది నాయకులు పట్టణ శివారులోని ఒక దాబాలో కూర్చుని మాటామంతి చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న మరో ఒక యువ నాయకుడు అక్కడ చేరుకున్నారు. ఒక విషయంలో సీనియర్ నాయకుడికి యువ నాయకుడికి మధ్య వివాదం తలెత్తినట్లు సమాచారం. నువ్వెంత అంటే నువ్వెంత అని మంత్రి దగ్గరనే తేల్చుకుందాం అంటూ పెద్ద ఎత్తున గొడవకు దిగినట్లు తెలిసింది. మాటకు మాట పెరిగి రభసగా మారినట్లు తెలిసింది. దీంతో సదరు సీనియర్ నాయకుడు వెంటనే గొడవకు సంబంధించిన విషయాన్ని మంత్రికి చెప్పినట్లు సమాచారం. ఈ విషయం సోషల్ మీడియాలో కూడా వైరల్ అయింది. దీంతో కొద్దిసేపట్లోనే నియోజకవర్గం అంతా ఈ వివాదం పై ప్రచారం జరిగింది. అంతకుముందు మధ్యాహ్నం నుంచి ఏడు మండలాలకు సంబంధించిన సమన్వయ కమిటీ సభ్యులతో మంత్రి సమావేశం నిర్వహించగా దాదాపు పోటీలో పాల్గొనే అభ్యర్థుల విషయాలు ఒక కొలిక్కివచ్చినట్లు తెలిసింది. ఒక్క గరిడేపల్లి మండలం విషయం మాత్రమే సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు సమాచారం. అయినప్పటికీ గరిడేపల్లి మండలం లో అభ్యర్థుల ఎంపికపై ఒక కొలిక్కి రాకముందే ఎన్నికలకు హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలియడంతో నాయకులంతా ఎవరికివారు తమను వెళ్లిపోయారు. నేరేడుచర్ల మండల నాయకుల మధ్య దాబాలో వివాదం జరిగిన విషయం సర్వత్ర చర్చనీయాంశమైంది.

# అక్రమాలపై గట్టిగా వార్తలు రాయండి

**కాంట్రాక్టర్‌తో విసిగిపోయిన ఇంజనీర్ల విజ్ఞప్తి పొలిటికల్ పవర్‌ముందు నిలబడలేకపోతున్నాం**

**నాణ్యత లేని మాట అక్షరసత్యం అడిగితే ఖాతరు చేయడంలేదు**

**నియంతృత్వాన్ని నియంత్రించలేకున్నాం పత్రికలముందు ఓ కీలక శాఖ ఆక్రందన**

అశ్వారావుపేట/ప్రభాతవార్త

ప్రజాహిత పనుల సాకారానికి సారథ్యం వహించే..,ఆదో కీలక ఇంజనీరింగ్ విభాగం. ఇతోధికంగా నిధులొస్తాయి. వాటితో రహదారులు, భవనాలు, వగైరా పబ్లిక్‌వర్క్స్ పూర్తిచేయాల్సి ఉంటుంది. ప్రత్యేకించి అత్యంత మారుమూల ప్రాంతాల మౌలిక సదుపాయాల కల్పనకు ఈ శాఖ ప్రధాన దృష్టి సారిస్తుంది. కాగా రూ.కోట్ల ప్రజాధనంతో నిర్మితమవుతున్న ఓ "రహదారి" విషయంలో దీన్ని పర్యవేక్షించాల్సి ఉన్న ఓ ఇంజనీర్., కొందరు పత్రికలవారి వద్ద తన నిస్సహాయతను వ్యక్తం చేయడం బాధాకరం. ఇటీవల ఈ దారి లో చోటుచేసుకున్న అనేక అక్రమాలపై వివిధ పత్రికల్లో పుంఖానుపుంఖాలుగా వార్తలు పోటెత్తిన విషయం తెలిసిందే. దీంతో సదరు ఇంజనీర్ ఓ ప్రముఖ పత్రికా విలేకరితో మాట్లాడుతూ..,"గట్టిగా వార్తలు రాయండి. కాంట్రాక్టర్ అసలు మా మాట వినడంలేదు. పైగా తనకు రాజకీయ పలుకుబడి ఉందంటూ ఖాతరు చేయడంలేదు. నిజంగానే ఈ పనులన్నీ నాసిరకమే. అడిగితే సమాధానం చెప్పే దిక్కులేదు. ఇలాఐతే మేమెలా పనిచేయగలం". ఇదీ ఆయన ఆవేదన. నిజమే మరి.,ఏదేని ప్రజాహిత పనుల్లో నూటికి నూరుశాతం నాణ్యత ఉంటుందని, ఉండాలనీ కూడా ఎవరూ కోరుకోరు. కానీ గుడినీ గుడిలో లింగాన్నీ మింగేయాలని చూస్తే, రూ.కోట్లు పెట్టి చేస్తున్న పనుల్లో కనీస స్థాయిలో నాణ్యత లేకపోతే.,నిత్యం ఈ రోడ్‌ని వాడుకునే ప్రజలంతా ఏమంటారు. ప్రభుత్వాన్నీ పాలకుల్నీ తిట్టిపోయరా. ఇప్పుడదే జరుగుతున్నది. పురిట్లోనే సంధి రోగం వచ్చిందన్న సామెతలా దీని నిజస్వరూపం మొదట్లోనే తేలిపోయింది. ఇది కేవలం కాంట్రాక్టర్లు డబ్బులు మింగడానికి మాత్రమే నంటూ అటుగా వెళ్లే ప్రతీవారూ దుమ్మెత్తి పోస్తున్నారు. ఈ క్రమంలో ఆ ఇంజనీర్ అశక్తతని పరిగణలోకి తీసుకుని మాట్లాడుకున్నట్లయితే.,ఎవరైతే సాంకేతిక నిపుణులు వర్కుని పర్యవేక్షించి నాణ్యమైన సరుకు ప్రజలకు అందించాల్సి ఉందో.,అదే అధికారి చేతులెత్తేస్తే ఇక ఇంతకన్నా దారుణపరిస్థితులు ఇంకేముంటాయి. తెల్లవాడినుంచి మనం స్వతంత్ర్యాన్ని తెచ్చుకున్నది ఇందుకేనా. ఓ కాంట్రాక్టర్ నియంతృత్వాన్ని నియంత్రించలేని ఇంజనీరింగ్ విభాగం ఉండిమాత్రం ఏం ప్రయోజనం.

ఇవేమీ కాంట్రాక్టర్ల సొంత సొమ్ములు కావు ప్రజాధనం. మాట వినకపోతే పై అధికారులకు నివేదించాలి. ఇక్కడ ఇంజనీరింగ్ అధికారులే సుప్రీం. వీళ్ల బెదిరింపులకు భయపడి నాసిరకం నిర్మాణాలకు బిల్లులు చేసి పారేస్తే, ఆ రహదారులు ఒక్కనాటితో మరుగున పడవు. ఈ సమస్య రోజూ ప్రస్తావనకు వస్తూ ఉంటుంది. అవినీతి అక్రమాలంటూ నిత్యం ప్రజలు గగ్గోలు పెడతారు. కోర్టుల్లో ప్రజాహిత వ్యాజ్యాలు వేస్తారు. ప్రతీ దానికీ ఇంజనీర్లే బాధ్యత వహించాలి. గుత్తేదారుదేముంది.,బిల్లు తీసేసుకుని పత్తా లేకుండా పోతారు. ఇరుక్కు పోయేది ఇంజనీర్లే కదా. అందుకని మీ పవర్ ఉపయోగించాలి. అవసరమైతే విషయాన్ని ప్రజలందరిముందరకు తెచ్చి అధికార పార్టీ నాయకుల

**(ఆకొందరు) భాగోతాలు బయటపెట్టాలి.**

**చిన్న కాంట్రాక్టర్లకు పెను భారం**

సబ్‌కాంట్రాక్ట్ పొందిన కొందరు కొన్ని వర్కుల్లో నానా అగచాట్లు పడుతున్నారు. ఉదాహరణకు ఓ తార్ రోడ్ పనినే ప్రస్తావిద్దాం. ఇప్పటికే నాసిరకం నిర్మాణం జరిగిపోయింది. "తారుపొరా లేక ఉల్లిపోరా" అన్న చందంగా ఉందా రహదారి సొంపు. ఎన్నోరోజులు ఆగదు. అసలిప్పుడే లేచిపోతున్నది. ఇదేమని అడిగితే కొందరు సబ్ కాంట్రాక్టర్లు చెబుతున్నది గమనిస్తే వారి పరిస్థితి కూడా అంత ఆశాజనకంగా లేదనే అనుకోవాలి. తమకు అనుభవం లేకపోవడం, మిషన్ సరిగా సహకరించకపోవడం వంటి పర్యవసానంతో ఆ రోడ్ సరిగా రాలేదంటూ కొందరు పత్రికలవారి వద్ద వాపోయారు. సరే.,వీరికి అనుభవం లేదు.

మరి పనులు జరుగుతున్న సమయంలో ఇంజనీర్లేమైపోయారు. వారి పర్యవేక్షణ లేకుండా పని చేయకూడదు కదా. ఒకవేళ వాళ్ళే ఉండిఉంటే ఈ నాసిరకం పనులకు ఆస్కారం ఏర్పడేది కాదు కదా. అంటే సివిల్ వర్కులు జరిగే సందర్భంలో ఇంజనీర్లు అక్కడ ఉండటంలేదన్నమాట. లేదా ఇందాక చెప్పుకున్నట్లు కాంట్రాక్టర్లకు భయపడి ఎక్కడైనా దాక్కున్నారా. ఖచ్చితంగా తేలాల్సిన తేల్చాల్సిన అంశమిది.

## పోషణ మాసోత్సవాలు



డిండి, అక్టోబర్ 9, ప్రభాతవార్త,

మండల పరిధిలోని బొలెనపల్లి పెద్ద తండాలో పోషణ మాస కార్యక్రమం గురువారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ చంద్రకళ హాజరై మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు వచ్చే ఆకుకూరలు కూరగాయలు పండ్లు చిరుధాన్యాలు పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ రమణ, అంగన్వాడి టీచర్లు శోభా, పద్మ ఆయాలు కమ్లి సైదా, ఏఎన్ఎం నిక్కత, ఆశాలు చిట్టి , సరస్వతి, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆడిన డ్రామాలో బలి పశువులైన బీసీలు



డిండి, అక్టోబర్ 9,ప్రభాతవార్త,

ఎంపీటీసీ, జడ్పీటీసీ, వార్డ్ మెంబర్, సర్పంచ్ ఎన్నికల పై హై కోర్ట్ స్టే విధించడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని భారతీయ జనతా పార్టీ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏ.టి.కృష్ణ దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేని కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతారహితంగా ఎన్నికలను వాయిదా వేసే విధంగా తొందరపాటు చర్యలతో బీసీలను బలి పశువులను చేసి, ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తూ తెలంగాణలో ఎన్నికలు నిర్వహించకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అనే సాకులు చూపిస్తూ దానికి కావలసిన ప్రణాళిక బద్ధంగా చట్ట సవరణ చేయకపోవడం దారుణమన్నారు. తద్వారా బీసీలను కించపరిచే విధంగా కాంగ్రెస్‌ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయమని, ఇప్పటికైనా కోర్టుకు సరైన నివేదికను ఇచ్చి బీసీలకు రాజకీయంగా జరుగుతున్నటు వంటి అన్యాయాలను వివరించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది అని పేర్కొన్నారు.

## వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు జారిపడి మహిళ మృతి

తిరుమలాయపాలెం, అక్టోబర్ 09 (ప్రభాత వార్త)

వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు మహిళా బావి గట్టుపై ఉన్న గడ్డిని కొయ్యబోయి కాలుజారి బావిలో పడి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పిండిప్రోలు గ్రామానికి చెందిన కాంపాటి ఆశ (33) తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వ్యవసాయ బావి గట్టుపై గడ్డిని కోస్తుండగా కాలుజారి ప్రమాదశాతు బావిలో పడి మృతి చెందిందని, భర్త పరుశురాం, ఆశ దంపతులకు వివాహం అనంతరం సుదీర్ఘ కాలం మగ సంతానం కలిగిందని, పుత్రోత్సాహంతో సంతోషపడుతున్న తరుణంలో ఇలాంటి విషాద సంఘటన చోటు చేసుకోవడం బాధాకరమని వారు తెలిపారు. ఆశ మరణంతో గ్రామ ప్రజల అందరిని శోకసముద్రంలో పడేసింది. ఏదేమైనా వ్యవసాయ పనులు చేసే మహిళలు, వ్యవసాయ కూలీ వ్యవసాయ బావి వద్ద, కరెంటు మోటార్ల వద్ద జాగ్రత్తలు పాటించి ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటే ఇలాంటి నష్టం జరగకుండా ఉంటుంది. ఆశ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

## మండల ప్రభుత్వ పెన్షనర్ల నూతన కమిటీ ఎన్నిక



హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నూతన కమిటీని గురువారం పట్టణంలోని పెన్షనర్ల భవనంలో ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ 2025 నుండి 2028 వరకు మూడు సంవత్సరాలు కొనసాగుతుందని జిల్లా అధ్య క్షులు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి తెలిపారు. పెన్షనర్ల సంఘం అధ్యక్షులుగా చెన్న సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా కొప్పుల వీరారెడ్డి, కోశాధికారిగా అల్వాల చంద్రయ్య, అసోసియేట్ అధ్య క్షులుగా ఎం ఎస్ ఎన్ రాజు, ఉపాధ్యక్షులుగా రేపాకుల కోట య్య, శంభుని రాధా దుర్గ, సహా య కార్యదర్శిగా పారుపల్లి చంద్ర శేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎల్ వెంకటేశ్వర్లు, ప్రచార కార్య దర్శిగా ధర్మారి వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్లుగా కేవీఎన్ మూ ర్తి, ఇందిరాల వెంకటేశ్వర్లు, ఎస్ లలిత, కార్యవర్గ సభ్యులు గా మరో 12 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికా రులుగా సంఘం జిల్లా అధ్యక్షు లు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, నడి గూడెం మండల అధ్యక్షులు ఖలీ ల్ లు వ్యవహరించారు.

## నడిగూడెం విద్యుత్ లైన్ మెన్ సస్పెన్షన్ డిఈఈ వెంకట కృష్ణయ్య

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 9, ప్రభాత వార్త :

నడిగూడెం మండలం విద్యుత్ లైన్ మన్ కాసాని శ్రీనివాసులు ను రైతులకు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు విషయంలో అవినీతికి పాల్పడిన విషయంలో సస్పెండ్ చేసినట్లు హుజూర్ నగర్ డి ఈ ఈ ఎన్.వెంకట కృష్ణయ్య గురువారం తెలిపారు. నడిగూడెం మండలం బివి పురం గ్రామ పరిధిలో వ్యవసాయ భూమిలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం రైతులు నక్క సైదులు, గుండు గోపయ్య, గుండు శ్రీనులు నలుగురు వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ కోసం నాలుగు డీడీలు గత సంవత్సరం ఫిబ్రవరి 26న చెల్లించారని ఈ విషయంలో అదే సంవత్సరం ఆగస్టు 16న ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేస్తూ అందుకోసం చెల్లించిన డీడీలతో పాటు అదనంగా రూ 1 లక్ష 62వేల 747 లు చెల్లించాల్సి ఉండగా సదరు మొత్తాన్ని వినియోగ దారుల నుండి వసూలు చేయ కుండా ప్రభుత్వ ఉన్నత విద్యుత్ అధి కారుల అనుమతి లేకుండా 63 కే విఏ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ ను అనధికారికంగా తప్పుడు మార్గంలో మళ్లించి 8 విద్యుత్ స్తంభాలతో పాటు 320 మీటర్ల11 కె.వి లైన్ ని ఏర్పాటు చేసినట్లు విచారణ లో తేలడం తో లైన్ మెన్ ని సస్పెండ్ చేసి నట్లు ఆయన తెలిపారు. అలాగే ఈ విషయంలో కె. సైదయ్య నడి గూడెం ఏఈ (ఆపరేషన్) పై శాఖపరమైన చర్యలు తీసుకో వలని సూర్యాపేట ఎస్ఈ (ఆపరేషన్) కి నివేదిక పంపినట్లు తెలిపారు.

## సీనియర్ సిటిజన్ వెల్నెస్ కార్యక్రమం



కట్టంగూర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త,

మండల కేంద్రమైన కట్టంగూర్ లో గురువారం పాత గ్రామ పంచాయతీ వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ వెల్నెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు రెడ్డిపల్లి సాగర్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వృద్ధులను ఆదరించాలన్నారు. కుటుంబ సభ్యులు తమ పెద్దలను తరచూ ప్రేమతో పలకరిస్తే వారు మానసికంగా ఎంతో ఆనంద పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములుగౌడ్, ఉపాధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, సభ్యులు రాపోలు వెంకటేశ్వర్లు, కడవేరు మల్లికార్జున్, చెరుకు శీను బొడ్డుపల్లి వెంకన్న, ఎరుకల సత్తయ్య, గోపాల్ తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు

### వెనకబడిన విద్యార్థులపై దృష్టి సారించిన ఉపాధ్యాయులు

**నడిగూడెం, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో మెరుగైన ఫలితాల సాధనకు ప్రత్యేక తరగతుల నిర్వహణ కొనసాగుతుంది. సెప్టెంబర్ ఒకటి నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాల్లో, మోడల్ స్కూల్స్లో ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. డిసెంబర్ నెల చివరి వరకు సాయంత్రం వేళల్లో ఒక గంట సేపు ప్రత్యేక తరగతులను నిర్వహించేలా టైం టేబుల్ రూపొందించారు. అందుకు అనుగుణంగా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. 2026 జనవరి 1 నుంచి 2 పూటలా ప్రత్యేక తరగతులను నిర్వహించి పదవ తరగతిలో మెరుగైన ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఉదయం పూట పాఠశాల సమయానికి ముందు గంటసేపు సాయంత్రం పాఠశాల సమయం ముగియగానే మరో గంట సేపు ప్రత్యేక తరగతులను నిర్వహించనున్నారు. జిల్లాలో 182 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 18 కేజీబీవీలు, 9 ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో 5345 మంది విద్యార్థులు చదువుతున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. విద్యార్థులు ఈ ప్రత్యేక తరగతులకు తప్పనిసరిగా హాజరయ్యేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షలను నిర్వహిస్తున్నారు. మార్కులు తక్కువ వచ్చిన విద్యార్థులకు తిరిగి పరీక్షలు నిర్వహించి సబ్జెక్టుల్లో మంచిమార్కులు సాధించేలా చర్యలు తీసుకుంటున్నారు. వచ్చే జనవరి 10 నాటికి సిలబస్ పూర్తి చేసి రివిజన్ చేయనున్నారు. గత విద్యాసంవత్సరం జిల్లాలో పదవతరగతి వార్షిక పరీక్షల్లో 96.81 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లా 14వ స్థానంలో నిలిచింది. ఈ విద్యాసంవత్సరం 10వ తరగతిలో పరీక్షల ఫలితాల శాతాన్ని మరింత పెంచి జిల్లాను ముందు భాగంలో ఉంచేలా విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణను మండలవిద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నారు.

## ఉద్యమకారులకు, విద్యార్థి యువతకు ఆదర్శం చేగువేరా

**మునగాల, అక్టోబర్ 9, ప్రభాతవార్త :**
ప్రపంచంలోని ఉద్య మకారులకు విప్లవకారులకు, విద్యార్థి యువతకు చేగువేరా పోరాట స్ఫూర్తి ఆదర్శం అని మునగాల జనవేదిక కన్వీనర్ సిహెచ్ సీతారాం అన్నారు, గురువారం మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చేగువేరా వర్ధంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడో క్యూబా దేశంలో పుట్టి పెరిగి, డాక్టర్ గా రచయితగా పనిచేస్తూ అక్కడి ప్రభుత్వ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించిరాని అన్నారు. తనమట్టూ జరుగుతున్న దాడులు దౌర్జన్యాలపై అణిచివేతకు వ్యతిరేకంగా యువత ను కూడగట్టి చేగువేరా నిర్వహించిన పోరాటం చరిత్రలో ఎప్పటికీ చెరగని గుర్తులుగా నిలిస్తూ నేటి తరం విద్యార్థి యువతకు స్ఫూర్తిగా



నిలుస్తున్నాయని ఆయన అన్నారు, చేగువేరా చనిపోయి ఇన్ని సంవత్సరాలు అవుతున్న ఆయన స్ఫూర్తి మాత్రం నేడు ప్రపం చవ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న ఉద్యమకారుల్లో విప్లవకారుల్లో నిక్షిప్తమై ఉందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి శివ ,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, జన వేదిక సభ్యులు చింతకాయల ఎల్లయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**నడిగూడెం, అక్టోబర్ 9, ప్రభాతవార్త :**
పత్తి పంట చేతికొచ్చినందున వెంటనే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో జాప్యం చేస్తున్నారని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. తక్కువ ధరకు దళారులకు అమ్మడంతో నష్టపోతున్నారన్నారు. పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేదన్నారు. దళారీలు రైతులను పలు రకాల కారణాలతో తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రంగు మారిందని నాణ్యతలేదని కొర్రీలు పెడుతూ క్వింటాకు 5000నుంచి7000 రూపాయలకు ఖరీదు చేస్తున్నారన్నారు. కిసాన్ కపాస్ యాప్ లో పంటల నమోదు కార్యక్రమంలో నిమగ్నమైన వ్యవసాయ శాఖ అధికారులు పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేయడంలో ఆలస్యం చేస్తున్నారని అన్నారు. జిల్లాలో ఆరు జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు చేయనున్నారు. జిల్లాలోని 6 కొనుగోలు కేంద్రాల్లో పత్తి కొనుగోలు చేస్తామని మార్కెటింగ్ అధికారులు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు కానీ నేటికీ కొనుగోళ్లు ప్రారంభించలేదు అన్నారు. కేంద్ర ప్రభుత్వము పత్తిమద్దతు ధర క్వింటాకు రూ.8,110 ప్రకటించిందని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో ఆలస్యం జరగడంతో రైతులు మధ్య దళారీలను ఆశ్రయించి తక్కువ ధరలకు అమ్మాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని సత్యనారాయణ కోరారు.

## కోర్టు స్టేతో ఎన్నికలకు బ్రేక్ గ్రామాల్లో ఒక్కసారిగా చల్లబడ్డ పొలిటికల్ హీట్

**నడిగూడెం, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**
బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై హైకోర్టు గురువారము స్టే ఇవ్వడం తో ఎన్నికల నిర్వహణకు బ్రేక్ పడినట్లు అయింది. ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్ల స్వీకరణ ప్రారంభించిన నేపథ్యంలో స్టే ఇవ్వడంతో బ్రేక్పడింది. ఒక్కసారిగా గ్రామాల లో పొలిటికల్ హీట్ చల్లబడింది. అభ్యర్థుల ఎంపిక, నామినేషన్ల దాఖలు, ప్రచార పర్వాలు ప్రారంభించేందుకు సిద్ధమైన రాజకీయపక్షాల నేతలు కోర్టుస్టే తో అన్నింటికీ ఫుల్ స్టాప్ పెట్టారు. మరో నాలుగు వారాలు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. కోదాడ, హుజూర్నగర్ నియోజక వర్గాలలో ఎంపీటీసీ, జడ్పీటీసి ఎన్నికలు రెండో విడతలో నిర్వహించేలా నిర్ణయించారు. ఈ రెండు నియోజకవర్గాల్లో 12 మండలాలు ఉన్నాయి. మొదటి విడతలో 11 మండలాలు, రెండో విడత లో12 మండలాల్లో వివిధ పార్టీల అభ్యర్థులు ఎన్నికల సమరానికి సిద్ధమయ్యారు. నామినేషన్లు వేసేందుకు కావలసిన ఏర్పాట్లు చేసుకున్నారు. గత కొంతకాలంగా ఎన్నికలు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న వివిధ రాజకీయ పక్షాల నేతలకు ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల కావడంతో ఎన్నికలు జరిగి తీరుతాయని ఎంతో ఆర్భాటం చేశారు కోర్టు స్టే తో వెనకడుగు వేయక తప్పలేదు. ఇప్పటికే మండలాల స్థాయిలో వివిధ పార్టీల నాయకులు సమావేశాలు నిర్వహించి ఎన్నికల్లో సత్తా చాటాలని అభ్యర్థులను గెలిపించు కోవాలని నిర్ణయించారు. అంతా ఐక్యంగా పనిచే యాలని ఆయా పార్టీల నాయకత్వాలు కోరాయి. గెలుపు గుర్రాలను రంగంలోకి దింపి గెలిపించుకోవాలని వ్యూహాలను రూపొందించుకున్నారు. ఎన్నికల సమరానికి సర్వం సిద్ధం చేసుకున్న తరుణంలో కోర్టుస్టే తో ఆలోచనలో పడ్డారు. కొంతకాలంగా ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న ఆశావాహులు మరి కొన్ని రోజులు వేచి చూడక తప్పదు. పార్టీ పరమైన ఎన్నికలు కావడంతో ప్రచార పర్వంలో ఏ ఏ అస్త్రాలు సంధించాలో ప్రజల్లోకి వెళ్లి ఓట్లు ఎలా సాధించాలో పక్కా ప్రణాళికతో ఎన్నికలకు సిద్ధమయ్యారు. అధికార యంత్రాంగం కూడా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభించింది. పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటుకు అన్ని సిద్ధం చేశారు. కోర్టుస్టే తో గ్రామాల్లో పొలిటికల్ హీట్ చల్లబడింది.

## ఆకు పాముల ఏఈఓ గా మహిత రెడ్డి బాధ్యతలు

**మునగాల, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఆకు పాముల క్లస్టర్ ఏఈఓ గా మహితరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకుపాముల క్లస్టర్ రైతువేదికకు ఔట్ సోర్స్ ప్రాతిపదికలో నియమించబడినట్లు తెలిపారు. క్లస్టర్ పరిధిలోని రైతులు తమను సంప్రదించాలన్నారు. ఆకు పాముల, నరసింహాపురం కోదండ రామాపురం, ముకుందాపురం, బరాఖత్ గూడెం, కృష్ణానగర్, గణపవరము, తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి గ్రామాల పరిధిలోని రైతులు ఏ ఈ ఓ ఫోన్ నెంబర్ 78159 61391 కు సంప్రదించాలన్నారు.

## గుర్తు తెలియని పురుష మృతదేహం లభ్యం

**మునగాల, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని బరాకత్ గూడెం శివారులో గుర్తుతెలియని పురుష మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై ప్రవీణ్కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్పి లెఫ్ట్కెనాల్ ఒక గుర్తుతెలియని మగశవం ను గుర్తించడం జరిగిందన్నారు. వ్యక్తి వయస్సు అందాజా 45 వయసు కలిగి ఉంటారని, బట్టతల తో పోలిక ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని బయటకి తీసి కోదాడ గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ లో భద్రపరి చామన్నారు. మృతదేహాన్ని గుర్తించినచో మునగాల పోలీసులు కు సమాచారం అందించాలన్నారు. ఫోన్ నెంబర్లు ఎస్సై 8712686048 రైటర్ రామారావు 9666692085 సంప్రదించాలన్నారు.




## గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

**నడిగూడెం, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కృష్ణానగర్ సమీపంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువలో ప్రమాదవశాత్తు నీళ్లలోపడి గల్లంతైన వ్యక్తి మృతదేహం గురువారం లభ్యమైనట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం సంఘటన పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. మునగాల మండలం కృష్ణానగర్ కు చెందిన భూక్యా బాబు(42) బుధవారం సాయంత్రం స్నానం చేసేందుకు ఎడమకాలువ వద్దకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు నీళ్లలో పడి మునిగి గల్లంతయ్యారు. వెతకగా పొలేరు జలాశయంలో మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై తెలిపారు. మృతదేహానికి కోదాడ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతుని కుమారుడు భరత్ ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## తహసిల్దార్ కార్యాలయానికి ప్రింటర్ బహుకరణ

**మునగాల, అక్టోబర్ 9, ప్రభాతవార్త :**



తహసిల్దార్ కార్యాలయానికి ప్రింటర్లను తాసిల్దార్ సరిత కు గ్రామానికి చెందిన దేవినేని. మునగాల గ్రామానికి చెందిన దేవినేని సీతారామయ్య చిన్న కుమారుడు దేవినేని. తరుణ్ నళిని దంపతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయానికి స్థల దాత అయిన దేవినేని సీతారామయ్య పెద్ద కుమారుడు దేవినేని నలంద శ్రీనివాస్ రిటైర్డ్ ఆర్మీ ఎయిర్ఫోర్స్ అధికారి 22 వేల రూపాయల విలువ చేసే కంప్యూటర్ ప్రింటర్లను అందజేసినట్లు తెలిపారు. జాతీయ ఎయిర్ఫోర్స్ డే సందర్భంగా కార్యాలయ పనుల కోసం ప్రింటర్ను అందజేసినట్లు చెప్పారు. అనంతరం కార్యాలయంలో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రామారావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి

**నడిగూడెం, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 రిజర్వేషన్లు అమలు జరిగేంత వరకు బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలని బహుజన సామాజిక న్యాయం ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ గుండు విజయరామారావు అన్నారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో 9 పై రెడ్డి జాగృతి సంఘం నాయకులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి బీసీల నోటి దగ్గర బుక్కను కాళ్లదనడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా బీసీ సమాజం మేల్కొనాలన్నారు. రాష్ట్ర శాసనసభలో 42బి సి రిజర్వేషన్లకు సంబంధించి బిల్లు ఆమోదించి గవర్నర్ వద్దకు పంపి నేటికీ ఆమోదం తెలుపకపోవడం కారణాలను తెలపాలన్నారు. బిల్లు ఆమోదానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు, బీసీ సంఘాల నాయకులు ఢిల్లీ వెళ్లి ఆందోళనలు చేపట్టినప్పటికీ కేంద్ర ప్రభుత్వము అనుమతి ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. ఈ సమస్యకు కేంద్ర ప్రభుత్వము బాధ్యత వహించాలన్నారు. మరోసారి బీసీలంతా ఐక్యమై సమస్య సాధనకు పోరు సాగించాలన్నారు.

## బాలల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**అన్ని అత్యవసర సేవలకు డయల్ 112**

**విద్యార్థుల అవగాహనలో ఏహెచ్ టీయూ పోలీసు అధికారులు**

**రాజాపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త :**

విద్యార్థి దశలోనే చదువుతో పాటుగా భారతీయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రాచకొండ పోలీస్ కమీషనరేట్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్ టీయూ)పోలీసు అధికారులు విద్యార్థులకు సూచించారు. గురువారం రాజాపేట మండలం రఘునాథపురం ఉన్నత పాఠశాలలో బాలల చట్టాలపై అవగాహన కల్పించారు. ఇక నుంచి అన్ని అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 కు ఫోన్ చేసి వేగవంతమైన సేవలు పొందవచ్చని తెలిపారు.విద్యార్థులకు బాలల చట్టాలు,సైబర్ నేరాలు, భారతీయ న్యాయ సంహిత నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏహెచ్ టీయూ ఎస్ఐలు జి. వెంకట్ శ్రీను, కె. రాములు నాయక్, యం.డి. ఖలీల్ అహ్మద్, మహిళా ఏఎస్ఐ మీనా కుమారి విద్యార్థిని, విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించి చట్టాలపై వారి అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు, ఎల్.బి.నగర్ ఎస్వోటీ ఇంచార్జ్ అడిషనల్ డీసీపీ ఎం.డీ షాకీర్ హుసేన్ ఆదేశాలతో రాచకొండ జోన్ పరిధిలో నేరాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్యం చేస్తున్నామని వివరించారు. బాల కార్మికుల వ్యవస్థ, నిర్బంధంగా బాలలచే పని చేయించడం,బాలలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా వంటి అంశాలు తీవ్రమైన నేరాలని తెలిపారు. బాలికలను వేధించడం, సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా



ఉండటం,ప్రయాణాలలో టి.సేఫ్ అప్లికేషన్ ఆప్ ఉపయోగించడంపై విద్యార్థులకు పూర్తిగా వివరించామని రోడ్డు భద్రత, మత్తు పదార్థాల వాడకం, కొత్త చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష, భారతీయ సాక్ష్యా అధినియమ్ లపైన అవగాహన కల్పించామని చెప్పారు.సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలకు గురి అయితే డయల్ 1930, ఉమెన్ హెల్ప్ లైన్1091, 181, చైల్డ్ హెల్ప్ లైన్1098/112, డయల్100 వంటి విభిన్న సేవల కోసం గతంలో వేర్వేరు నంబర్లను ఉపయోగించేవారని ప్రస్తుతం డయల్ 112 కు కాల్ చేస్తే అన్ని అత్యవసర సేవలు వేగంగా పొందవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమం లో ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు శివరామకృష్ణ, అపర్ణాదేవీ, శ్రీనివాసాచారి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, బాలక్రిష్ణ ,యాదయ్య, సరిత, భవాని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## మద్యం దుకాణాల్లో గౌడ్లకు 20 శాతం రిజర్వేషన్ పెంచాలి

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 9:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ సామాజిక వర్గాలకు 17 రిజర్వేషన్లను మద్యం దుకాణాలు కల్పించగా 20 పెంచాలని మిర్యాలగూడ గౌడ సంఘం డివిజన్ అధ్యక్షులు గుండు శ్రీరాములు గౌడ్, హాలియా మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్ అన్నారు.గురువారం హాలియా మున్సిపాలిటీలోని శ్రీ లక్ష్మీనృసింహ గార్డెన్స్ లో నిర్వహించిన గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళ్లను కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గౌడ కులస్తులు కేటాయించిన మద్యందుకాణాల్లో బినామీలు కలుగజేసుకోవద్దని అన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గం లో రానున్న రోజుల్లో మాజీ చలకుర్తి శాసన సభ్యులు కీర్తి శేషులు నిమ్మల రాములుగౌడ్, బహుజన రాజ్యాధికారం కోసం పాటు పడిన శ్రీ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాల ఏర్పాటు సంఘం కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రఘు గౌడ్,రమేష్ గౌడ,హనుమంత్,మల్లేష్ గౌడ్,పోలగాని నరసింహగౌడ్, పోషం శ్రీనివాస్ గౌడ్,పోలగాని సైదులుగౌడ్,రావుల వెంకటేశ్వర్లుగౌడ్, గుండెబోయిన వేణు గౌడ్,అన్ని మండలాల గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన హైకోర్ట్ న్యాయవాది

**తి.రీ ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్**

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 9:**



అనుముల మండలం పాలెం గ్రామానికి చెందిన బిసి సంఘం యువనాయకులు కాట్నం సతీష్ గౌడ్ ఆకస్మికంగా మరణించినారు అట్టి విషయం గ్రామ యువత ద్వారా తెలుసుకొని హైకోర్ట్ న్యాయవాది, తి.రీ ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ వారి స్వగృహానికి వెళ్ళి పూలమాల తో వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. వారి పాడే మోసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కాట్నం సతీష్ గౌడ్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని ఎల్లప్పుడూ ఆకాంక్షిచేవారని వారిని కోల్పోవడం చాలా భాధకారం అని అన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్, నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరుతున్న టిఆర్ఎస్ నాయకులు

**రాజాపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**



రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో గతంలో టిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన నాయకులు తిరిగి గులాబీ గూటికి చేరుకున్నారని మండల యువజన పార్టీ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ తెలిపారు. మాజీ పాల సంఘం చైర్మన్ వడ్లకొండ రమేష్, పార్టీ సీనియర్ నాయకులు బంధిల యాదగిరిలు గ్రామ శాఖ ఆధ్వర్యంలో తిరిగి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు కొండం రాజు,మాజీ సర్పంచులు గుర్రం సిద్ధిరాములు,రామిల్ల నరేందర్, మండల ఉపాధ్యక్షులు కటకం వెంకటేశం, నల్ల అశోక్,పల్లె ప్రవీణ్ గౌడ్, కటకం చిన్న, వెంకటేష్, కలకుంట్ల పోచయ్య, కొమురయ్య,కటకం నాగభూషణం,బొద్దుల వెంకటేశం, చెన్న నర్సింగరావు, ఆర్కే ప్రభాకర్,కుందనపల్లి నరసింహులు,బట్టెం సిద్ధరాములు, బత్తేమ్ కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి పాడి గేదె మృతి

**త్రిపురారం.ప్రభాతవార్త:**



మండలంలోని కంపసాగర్ గ్రామపంచాయతీలోని కోమటిగూడెం గ్రామానికి చెందిన గజ్జి అంజయ్య పాడి గేదే బుధవారం రాత్రి కురిసిన వర్షానికి పిడుగుపడి మృతి చెందినట్టు గ్రామస్తులు తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం ఆరు బయట ఉన్న పాడి గేదెపై పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు దాని విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారులు బాధ్యతగా పనిచేయాలి

**అదనపు కలెక్టర్ భాస్కరరావు**

**మోటకొండూర్ ,అక్టోబర్ 9, ప్రభాతవార్త :**



మోటకొండూర్ స్థానిక సంస్థల ఎన్నికలలో అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని మండల జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు, సంబంధించిన అభ్యర్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఫర్నిచర్,కౌంటర్లు భద్రతా చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రిటర్నింగ్ అధికారుల రబ్బర్ స్టాంపులను వాడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నరసింహారావు, రిటర్నింగ్ అధికారులు హేమంత్ కుమార్, మహేష్‌రెడ్డి,రమాదేవి,ఎంపీడీవో ఇందిరా,ఎంపీ ఓ చంద్రశేఖర్, సూపరిండెంట్ యశోద వివిధ గ్రామ పంచాయతీల కార్యద ర్శులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మానాలను వేగవంతం చేయాలన్న కలెక్టర్

**మల్లాపురం కార్యదర్శిని సత్కరించిన హనుమంతరావు**

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని. అవి ఏ ఏ దశ లలో ఇండ్ల పనులు పూర్తి కావచ్చాయని పరిశీలించారు . లబ్ధిదారులు అందరూ వేగంగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు.పంచాయతీ కార్యదర్శి గ్రామం లో ఉండి సక్రమంగా విధులు నిర్వహిస్తున్నందున ఉపేష్ ను జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 9:**



అనుముల మండలం పాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు కాట్నం సతీష్‌గౌడ్ అకాల మరణం చెందడంతో వారి పార్థివ దేహానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు,మండల యూత్ అధ్యక్షుడు కాట్నం నాగరాజు గౌడ్,మాజీ సర్పంచ్ లు బిళ్ళకంటి శ్రీనివాస్, జక్కల శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ పగిల్ల వెంకన్న,నాయకులు కాట్నం సైదులు,గౌరు సాయి, కాట్నం నాగరాజు గౌడ్, మామిడి శంకర్, కత్తుల సోమయ్య, బ్రమ్మచారి, చింతకాయల సాయి తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి తాహసిల్దార్

చిట్యాల, అక్టోబర్ 9, ప్రభాతవార్త



చిట్యాల మండల తహసీల్దార్ గగులోతు కృష్ణ గురువారం లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. మహబూబ్నగర్ ఏసీబీ డీఎస్పీ, నల్లగొండ ఇన్చార్జ్ ఏ సి పి డి ఎస్ పి సీహెచ్ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని మేసర్స్ రత్న హౌసింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన 172 సర్వే నంబర్ భూమిని పరిశీలించి, పోలీస్ స్టేషన్‌కు రిపోర్ట్ ఇవ్వడం కోసం, అలాగే 172 సర్వే నంబర్‌లో గల భూమిని మ్యూటేషన్ చేయడం కోసం తహసీల్దార్ గగులోతు కృష్ణ సంస్థ ప్రతినిధుల వద్ద రూ.10 లక్షలు లంచంగా డిమాండ్ చేశారు. చివరికి ఐదు లక్షలకు బేరం కుదరగా, గురువారం సంస్థకు చెందిన వ్యక్తి రూ.2 లక్షలు తహసీల్దార్‌కు చెందిన ప్రైవేట్ వ్యక్తి గట్టు రమేష్‌కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి వారిని పట్టుకున్నారు. అధికారులు తహసీల్దార్ కృష్ణ, గట్టు రమేష్‌ల నుంచి రూ.2 లక్షలు రికవరీ చేసినట్లు తెలిపారు. ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం వారిని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు పేర్కొన్నారు. తహసీల్దార్‌తో పాటు ఆయన బంధువుల ఇళ్లలో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ సీహెచ్ బాలకృష్ణ తెలిపారు.

## బిఆర్ఎస్ లో చేరిక



కట్టంగూర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త,

మండలంలోని పామన్ గుండ్ల గ్రామానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొందు సైదులు ఆ పార్టీకి రాజీనామా చేసి గురువారం నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జడ్పిటిసి తరాల బలరామ్ , పామనగుండ్ల మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చెరుకు నరసింహ, నాయకులు బండారు విజయ్ కుమార్, భీమనబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడి రాజ్యాంగంపై జరిగిన దాడి

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 09, ప్రభాతవార్త :

భారతదేశ అత్యున్నత న్యాయాధిపతి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడి ని రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావించాలని దాడి చేసిన న్యా యవాదిని కఠినంగా శిక్షి ంచాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి అన్నా రు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని కాంట్రాక్ట్, అవుట్ సోర్సి ంగ్ ఉద్యోగుల సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ సనా తన ధర్మం పేరుతో ప్రధాన న్యా యమూర్తి పై అసహనంతో దాడి చేసిన లాయర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో మనువాద, మతోన్మాద శక్తులు పెట్రేగి పోతున్నారని దాని కి ఇదే నిదర్శనం అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాలని అన్నారు. దసరా పండుగ వేళ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్స వాలలో సందర్భంగా ఆర్ఎస్ఎస్ చిత్ర పటంతో ఉన్న పోస్టల్ స్టాంప్ తో పాటు 100 రూపాయల నాణా న్ని భారత దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ పాల్గొని విడుదల చేయడాన్ని ఆయన తప్పు పట్టా రు. దేశంలో అన్నీ పార్టీలు మతో న్మాద చర్యలను ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. దేశ రాజ్యాంగాన్ని ఎన్నడూ ఆర్ఎస్ ఎస్ ఆమోదించ లేదని దేశ ప్రజ ల స్వాతంత్రం కోసం పోరాడని సంస్థను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభినందించటం సరైన విధానం కాదన్నారు. లౌకిక రాజ్యం అయినా మన దేశంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం మత విద్వాంసాన్ని సృష్టించే శక్తులకు వంత పాడటం రాజ్యాం గ ఉల్లంఘననే అన్నారు తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం లో వివిధ కాంట్రాక్ట్ ఔట్సోర్సి ంగ్ పని చేస్తు న్న ఉద్యోగులు మరియు ఉపాధి హామీ పథకం కూలీలకు బకాయి వేతనాలు తక్షణమే ఇవ్వాలని కోరారు. కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, వెంకన్న, రాజేష్, నాగరాజు రాము తదితరులు పాల్గొన్నారు

## జడ్పీహెచ్ఎస్‌లో పోషణ మాసం అవగాహన సదస్సు



మర్రిగూడ,9అక్టోబర్,ప్రభాతవార్త:

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో యరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోషకాహారం గురించి గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి వివరించారు. రక్తహీనతకు గురికాకుండా అన్ని పోషక విలువలుగల ఆహారాన్ని తీసుకోవాలని, ఆకు కూరలు, పండ్లు, కూరగాలను ఆహారంలో తీసుకోవాలని తెలిపారు. అదేవిదంగా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధవహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు జి.వాసుదేవరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, అంగన్వాడీ టీచర్ రజిత, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ వాసి నల్ల శారదకు డాక్టరేట్

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందనలు.





.కట్టంగూర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త,

మండల కేంద్రమైన కట్టంగూర్ కు చెందిన నల్ల శారద పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతి నుండి నల్ల శారద డాక్టరేట్ పొందారు. పిహెచ్ డి పరిశోధనలో భాగంగా ఎవాల్యూయేషన్ ఆఫ్ సెలెక్టెడ్ ఇండ్లాండ్ మెడిసినల్ ప్లాంట్స్ ఫర్ యాంటీ డయాబెటిక్ యాక్టివిటీ ఇన్ విట్రో అండ్ ఇన్ వివో మోడల్స్ అనే అంశంపై పరిశోధన చేశారు. ఫార్మా విభాగం ప్రొఫెసర్ డి.సుజాత మార్గదర్శనంలో పని చేసి తన పరిశోధనా పత్రాన్ని పూర్తి చేసి యూనివర్సిటీకి నివేదించారు. ఈమేరకు గత నెల సెప్టెంబర్ 26 తేదీన యూనివర్సిటీ కమిటీ సభ్యుల సమావేశంలో పరిశోధన పత్రాన్ని అంగీకరించి, పిహెచ్ డి ప్రధానం చేయడానికి అంగీకరించారు. ఈనెల ఆరవ తేదీన పిహెచ్ డి ప్రధానం చేస్తూ పద్మావతి మహిళా యూనివర్సిటీ ఉత్తర్వులను విడుదల చేసింది. కాగా నల్ల శారద కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ప్రింటింగ్ ప్రెస్ కు మారుపేరుగా నిలిచిన నల్ల సత్యనారాయణ, విజయలక్ష్మి ్మ దంపతుల తృతీయ కూతురు. నల్ల శారద ప్రాథమిక విద్య అభ్యాసం కట్టంగూర్ యందు, ఇంటర్మీడియట్ను శ్రీ చైతన్య కళాశాల యందు, ఎంసెట్ ర్యాంక్ తో బి.ఫార్మసి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో చేసి, గేట్ ర్యాంక్ తో ఎంఫార్మసి జె యన్ టీ యూ లో పూర్తి చేశారు. పి హెచ్ డి కోర్స్ ను ఫార్మసీ కళాశాల, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి లోపూర్తిచేసి డాక్టరేట్ పొందారు. ప్రస్తుతం పాలమూరు యూనివర్సిటీ లో అసిస్టెంట్ ప్రొపెసర్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను డాక్టరేట్ ను సాధించానని వెల్లడించారు. ఈ ప్రాంతానికే గర్వకారణం... ఎమ్మెల్యే వీరేశం కాగా నకిరేకల్ నియోజకవర్గంలోని కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన నల్ల శారద పిహెచ్ డి సాధించడం ఈ ప్రాంతానికి గర్వకారణం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఎమ్మెల్యే వీరేశం ఆమె తల్లిదండ్రులైన నల్ల సత్యనారాయణ, విజయలక్ష్మి ్మలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి విద్యార్థులు శారదను ఆదర్శంగా తీసుకుని చిత్తశుద్ధితో చదువుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా పలువురు






## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి...

చండూరు,9అక్టోబర్,ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని చండూరు పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ ప్రజలను కోరారు. గురువారం స్తానికంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీగా, అనంతరం బంగారు తెలంగాణ దిశగా కెసిఆర్ నాయకత్వంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలుచేసిన తెలంగాణరాష్ట్రాన్ని దేశంలోనే మొదటిస్థానంలో నిలిపామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కర్షకులు, కార్మికులు ఇతర సబ్బండవర్గాలు ఉపాధిలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో సుభిక్షంగాఉన్న రైతన్నలు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుబంధు, రుణమాఫీ కాక అప్పులపాలు అవుతున్నారన్నారు. అదేవిదంగా రైతులకు యూరియా దొరకక, యూరియా కోసం లైన్‌లో నిలబడి ఎంతోమంది రైతుల ప్రాణాలు గాలిలో కలసిపోయాయని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మహిళలకు రూ.2500, తులం బంగారం, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ పెంపు, విద్యార్థులకు స్కూటీలు తదితర హామీలు ఇచ్చి నెరవేర్చకుండా మోసం చేసిందని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకుంటే ప్రభుత్వం రైతులు, కార్మికులు, కర్షకుల పక్షాన పోరాడుతామని ,ప్రజలు అందరూ కలిసికట్టుగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాలలో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.

## బిసిలను అపహాస్యం చేసిన సర్కార్

### ...బిసి రిజర్వేషన్లపై స్టే, సర్కారు వైఫల్యం

### ...రాహుల్‌గాంధీ మెప్పుకోసమే రిజర్వేషన్ల డ్రామా....



గట్టుప్పల్,9అక్టోబర్,ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రకటించి, చివరికి హైకోర్టు స్టే విధించే పరిస్థితి కాంగ్రెస్ సర్కార్ తీసుకొచ్చి బిసి వర్గాలను నవ్వులపాలు చేశారని మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం ఆరోపించారు. గురువారం స్తానికంగా జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జివో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించిందంటే ఆ ఉత్తర్వులు తప్పుల తడకగా ఉందని, ఇది సాక్ష్యమని పేర్కొన్నారు. కేవలం కాంగ్రెస్‌పార్టీ అధినాయకత్వం రాహుల్‌గాంధీ మెప్పుకోసం ప్రజామోసం చేసినట్లు వ్యాఖ్యానించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లుగా నిజంగా42శాతం బిసిలకు రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంద్వారా 9వ షెడ్యూల్‌లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని, అప్పుడు మాత్రమే చట్టబద్ధత ఏర్పడుతుందని, లేకపోతే ఇది ప్రజల మోసమే అవుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్‌పార్టీ ప్రతిపక్షంగా పార్లమెంటులో బిసి రిజర్వేషన్‌ల సాధనకు కృషి చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కర్నాటి వెంకటేశం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి అంజయ్య, పున్న కిషోర్, నారని జగన్, నెలంటి వెంకటేశం, చెరుపల్లి నగేష్, దోర్నాల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి, జాగ్రత్తలు పాటించాలి ఎస్సై



నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 09

ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఒకవైపు వర్షాలు మరోవైపు వాగులు చెరువులు నిండుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు మరియు యువత ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని తద్వారా ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నార్కెట్పల్లి ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. గురువారం నార్కెట్పల్లి చెరువు వద్ద కొంతమంది యువత తిరుగుతూ ఉండడం చూసి ఆయన వారి దగ్గరికి వెళ్లి ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. నార్కెట్‌పల్లి చెరువులో ప్రస్తుతం నీరు అలుగు పోస్తూ ఉండటంతో, అనేక మంది విద్యార్థులు, యువకులు, చిన్నపిల్లలు అక్కడికి వెళ్లి చూడడం, ఫోటోలు దిగడం చేయడం జరుగుతుంది. అయితే అలుగు వద్ద జారి పడే ప్రమాదం ఉండి, ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, పిల్లలకు కొన్ని సూచనలు అందజేస్తూ... తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. బావులు, సంపులు, చెరువులు, కాల్వలు వంటి ప్రదేశాల్లో ఈత కొట్టడం చాలా ప్రమాదకరం. తల్లిదండ్రులు పిల్లలు అటువంటి ప్రదేశాలకు వెళ్లకుండా కట్టుదిట్టంగా పర్యవేక్షి ంచాలని కోరారు. పిక్నిక్‌లు లేదా సెలవుల్లో గ్రామ శివారుల్లోకి వెళ్లినప్పుడు పెద్దవారి పర్యవేక్షణ లేకుండా నీటి దగ్గరికి వెళ్లరాదని సూచించారు. నీటి లోతు తెలియకుండా ఈత కొట్టడం ప్రమాదకరం !! దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ నివారించాలని అన్నారు. సెలవుల్లో స్నేహితులతో సరదాగా గడపడం సహజం, కానీ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. తల్లిదండ్రులు పిల్లల కార్యకలాపాలపై దృష్టి సారించి వారిని గమనిస్తూ ఉండాలని అన్నారు. ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. సరదాలకు పోయి ప్రాణాల మీదకి తెచ్చుకోవద్దని మరి మరి కోరారు.

## స్థానిక ఎన్నికలను హైకోర్టు అడ్డుకోవడం బాధాకరం

## బీసీ నేత ధనుంజయ నాయుడు వ్యాఖ్య

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 09, ప్రభాతవార్త :



హైకోర్టు స్థానిక ఎన్నికలకు తా త్కాలికగా హైకోర్టు స్టే విధించ డం బాధాకరమని బీసీ హక్కుల సాధన సమితి తెలం గాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. గురువారం ఆయన హుజూర్ నగర్ లోని బీసీ కార్యాలయంలో విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా మాట్లా డుతూ గత అనేక దశాబ్దాలు గా బీసీలకు సరైన పాలనా ప్రాతి నిధ్యం లేకపోవడంతో బీసీ సంఘాలు చేసిన పోరాటాల వల్ల దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ బిల్లు ఆమోదించి గవర్నర్ రాష్ట్రపతికి ఆమోదాల కోసం పంపితే అట్టి బిల్లును గత 6 నెలలుగా బిల్లు ఆమోదం పొందకుండా షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చకుండా కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు.

బిజెపి మోస పూరిత చర్య వల్ల బీసీలు ఎంత గానో నష్టపోయారని అందకు బిజెపి తగు మూల్యం చెల్లించు కునే పరిస్థితి తప్పదు అన్నారు. బిజెపి పార్టీ కులగణన కు సైతం గత 11సంవత్సరాలు గా పట్టించుకోకుండా వ్యవహరి స్తుందని అన్నారు. నేడు తెలంగా ణ శాసనసభ ఆమోదించిన బిల్లులకు చట్టబద్ధత కల్పించ కుండా బీసీలను అన్యాయానికి గురి చేసిన పార్టీ బిజెపి నే అన్నా రు. బిజెపి పార్టీలో ఉన్న బిసి ఎంపీ ఎమ్మెల్యేలు ఆలోచించాల ని ఆ పార్టీపై ఒత్తిడి తీసుకురా వా ల్సి న అవసరం ఉందన్నారు త్వరలోనే బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యా చరణ రూపొందిస్తామని ఆయన పేర్కొన్నారు

## మాజీ సర్పంచిని పరామర్శ...



నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 09

గత కొంతకాలంగా షాపల్లి మాజీ సర్పంచ్ కర్నాటి ఉపేందర్ అనారోగ్యంతో చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న నాయకుడిని మాజీ శాసనసభ్యులు చిలుమర్తి లింగయ్య, మాజీ జెడ్పీహెచ్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని పరామర్శించారు, వారి వెంట బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ పార్టీలో చేరికలు...



నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 09

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో పరిపాలన కు టుపడిందని బి ఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, ఔరవాణి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నాయకులు అన్నారు, మాజీ జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కాంగ్రెస్ పాలన వచ్చిన కానుంచి ప్రజలకు ఎలాంటి న్యాయం జరుగుతలేదని పథకాలు నాయకుల వరకే చేరుతున్నాయని, ప్రజలకు చేరుతలేవని గ్రామ సాయి ప్రజలు కూడా గుర్తించారని ఇది తెలుసుకొని రాబోయే ఎన్నికలలో బి ర్ స్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించాలన్న ఆలోచనతోనే గ్రామస్థాయి ఎన్నికల్లో కూడా బి ఆర్ఎస్ నాయకులు ఉండాలన్న తాపనతో వారు పార్టీలో చేరాలని ఆయన అన్నారు, పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో నాయకులు అధ్యక్షులు ఔరవాణి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కష్టం ఫలించింది,కల నెరవేరింది....



నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 09

నార్కట్పల్లి మండలం మాధవ ఎడవల్లి గ్రామ ప్రజల ఎన్నో ఏళ్ల కల నేటికీ నెరవేరిందని గ్రామస్తులు ఆనందంతో చిందులు వేశారు. గురువారం మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు నుండి నార్కట్పల్లికి చెరువులోకి నీరు రావడం, దానితో పాటు ఎడవల్లి చెరువులో కి కూడా కృష్ణ నీరూ రావడం ఎంతో ఆనందదాయకమని గ్రామస్తులు అన్నారు, కొన్ని నెలల నుండి నల్లగొండ జిల్లా ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి బ్రాహ్మణ వెల్లంల నుండి నార్కట్పల్లికి కాలువను సొంత నిధులతో ఏర్పాటు చేసి నార్కట్పల్లి చెరువులోకి నీరు వచ్చే విధంగా చేశారు. నార్కట్పల్లి చెరువు కొన్ని రోజుల కింద అలుగుయ్యడంతో దాని నుండి ఎడవల్లి గ్రామానికి నీరు చేరుకుంది. ఈరోజు ఎడవల్లి గ్రామం చెరువు కూడా అలగుపోయుడంతో గ్రామస్తులు ఆనందోత్సాహాలతో చెరువు వద్దకు చేరి కేరింతలతో కృష్ణమ్మకు స్వాగతం పలికారు. కృష్ణమ్మకు శాంతి చేకూరాలని పూజా ,బలి కార్యక్రమాలు నిర్వహించారు. కృష్ణమ్మ రావడానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కృషి అని అన్నారు. వారికి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ మొత్తం కృషి మాజి ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి కష్ట ఫలితం అని శ్రీనివాస్ రెడ్డిని అపర భగీరదుడు అని గ్రామ ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుపాకుల వెంకటేశం ముప్పిడి సైదులు రాజు శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి ఐలయ్య ఎడమ సత్తి పిచ్చయ్య శ్రీనివాస్ రెడ్డి శేఖర్ మద్రి రామలింగం యాదయ్య తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## బిజెపిలో చేరికలు.....



ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 9


తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఆఫీసులో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బూర మల్సూర్ గౌడ్ జిల్లా కార్యదర్శి పబ్బు వెంకటేశ్వర్లు కేతేపల్లి మండల అధ్యక్షులు పిట్టల వెంకట్ సమక్షంలో గుడివాడ గ్రామానికి చెందిన విద్యావేత్త భవిష్య కాలేజీ చైర్మన్ రాచకొండ జానయ్య, నరసింహ రాజు , గుండగోని శ్రీనివాస్ ను తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకురాలు కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, యానాల శంకర్ రెడ్డి, రాచకొండ గోపి, చెరుకు రోశయ్య, రాచకొండ శ్రీనివాస్ గౌడ్, గోపన బోయిన కృష్ణ, గడ్డం వేణుగోపాల్ రెడ్డి, చేగోని సాయిరాం, దొమ్మటి నాగరాజు, సుంకరి మల్లికార్జున్, పాల్గొనడం జరిగినది.

## జస్టిస్ గవాయిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 09

దేశ న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై సనాతన ధర్మం ముసుగులో జరిగిన మనువాద దాడిని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ మండల కోశాధికారి పాలె మహేష్ అన్నారు. ఈ దేశంలో దళితులకు అత్యున్నత పదవులు దక్కుతున్నప్పటికీ, ఆధిపత్య కులాల నుండి అవమానాలు మాత్రం తప్పడం లేదని, దీనికి ప్రత్యక్ష సాక్ష్యమే జస్టిస్ బి.ఆర్.గవాయిపై జరిగిన దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు. .ఈ దేశంలో రిజర్వేషన్ల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన వ్యక్తులు ఎంతటి ఉన్నత స్థాయి పదవులు అనుభవించినా సరే, వాళ్ళకు ఆత్మగౌరవం, రక్షణ రెండూ ఉండవని అన్నారు. జస్టిస్ బి.ఆర్.గవాయికి బీఎస్పీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, తెలుగు నేలపై మహాత్మా పూలే, అంబేడ్కర్ ఆశయాల స్ఫూర్తితో పోరాడుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల సంఘాల నాయకులు జస్టిస్ బి.ఆర్ గావాయి పై జరిగిన దాడిని గమనించాలన్నారు. రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి అన్నారు. ఈ కార్యక్రమం లో వాసుదేవ్, దిలీప్, అశోక్, ఎల్లయ్య, రామలింగయ్య, భూపాల్, ప్రసాద్, ప్రశాంత్ లింగస్వామి, రాజు లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు



నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 09

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బండారు యాదగిరి కుటుంబ సభ్యులను పలువురు నాయకులు వ్యాపారస్తులు పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. బుధవారం యాదగిరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకున్నారు ఉన్నతమైన వ్యక్తిగా వ్యాపారస్తునిగా గ్రామంలోనే కాక మండల మంతటా కూడా మంచి పేరు గడించిన ఆయన జ్ఞాపకాలను స్మరించుకున్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్య యాదవ్, జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, బత్తుల అనంతరెడ్డి, పసునూరి దయాకర్, దూదిమెట్ల వెంకన్న వాస విద్యాసాగర్, పాల్వాయి భాస్కరరావు, పల్లెర్ల నాగరాజు, గూడూరు అంజిరెడ్డి, వాసా నగేష్, వాస శీను, కిట్టు, సైదులు, మధు రెడ్డి, మిరియాల సతీష్, పరశురాం, చారి, శంకర్, లింగయ్య, నాగరాజు, శ్రవణ్, నరసింహ, సాయి, రవి, మెడబోయిన రాంబాబు, ఉన్నారు.

## ఓటు చోర్ పై సంతకాల సేకరణను విజయవంతం చేయాలి

**ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్.. నల్గొండ పట్టణంలోని 31 వార్డులో సంతకాల సేకర.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

*నల్లగొండ, ప్రభాతవార్త అక్టోబరు 9 :*

బిజెపి చేస్తున్న ఓటు చోర్ సంతకాల సేకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం నల్గొండ పట్టణంలోని 31వ వార్డులో ఓట్ చోర్ పై పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గురి శ్రీనివాస్ రెడ్డితో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ బిజెపి ఓట్ చోర్ తో ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో అధికారంలోకి రావాలని చూస్తుందని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రంలో కూడా ఓట్ చోర్ కు పాల్పడిందని విమర్శించారు. రాత్రికి రాత్రి 60 లక్షల ఓట్లు నమోదు చేసిందని ఆరోపించారు. దీనిని నిరసిస్తూ ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు టిపిసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజ్, టిపిసిసి అధ్యక్షుడు



మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు టిపిసి సిజిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, గ్రామాలలో ఓట్ చోరిపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామంలో 100కు పైగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించి రాష్టపతికి, ఎన్నికల కమిషన్ కు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 15 వరకు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పార్టీ శ్రేణులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఓట్ చోర్ పై నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మనిమద్దె సుమన్, పలువురు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నికరంగా నిలబడి పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపు**

*నల్గొండ టౌన్ అక్టోబర్ 09, ప్రభాతవార్త:*



స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నికరంగా పోరాటం చేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎంజిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు గురువారం సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా జిల్లా కమిటీ సభ్యుల, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాది ఐలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎంని ప్రజలు ఆదరించి పోటీ చేసే అన్ని స్థానాల్లో గెలిపించాలని కోరారు.సర్పంచ్, వార్డు మెంబర్లు, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాల్లో సిపిఎం పోటీ ఉంటుందని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం ను ప్రజలు గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లాలో పేద, మధ్యతరగతి ప్రజలకు, కార్మికులకు, రైతు కూలీలకు రైతులకు భూమి పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలని, అటవీ భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా యువతకు ఉపాధి కల్పించాలని అనేక సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. కావున స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎంని గెలిపించాల్సిన అవసరం పేద మధ్యతరగతి ప్రజానీకానికి, కార్మిక వర్గానికి, రైతాంగానికి ఉన్నదని అన్నారు. గౌరవ హైకోర్టు నాలుగు వారాలు నోటిఫికేషన్ పై స్టే విధించినప్పటికీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇంకా నిర్ణయం ప్రకటించలేదన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయంబట్టి జరిగే ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించడానికి కార్యకర్తలు సైతం గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారీ ఐలయ్య, సయ్యద్ హాశం శం, వి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నల్గొండ జిల్లా సాధారణ పరిశీలకురాలుగా ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మి.

*నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 9:*

ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నల్గొండ జిల్లా సాధారణ పరిశీలకురాలుగా రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి, కోర్ర లక్ష్మి ని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమించింది. ఈ మేరకు గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి తో సమావేశమై మొదటి విడత ఎన్నికలు జరగనున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి





స్థానాల నామినేషన్ల నోటిఫికేషన్, నామినేషన్ల ఏర్పాట్లపై చర్చించారు. ఎంపిటిసి, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కగా అమలు చేసేందుకు తీసుకున్న చర్యలు, పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పన, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె నల్గొండ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ కేంద్రాలలో ఏర్పాట్లను తనిఖీ చేశారు. హెల్ప్ డెస్కులు, రిటర్నింగ్ అధికారి చాంబర్, నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటుచేసిన టేబుళ్లు, ఇతర సౌకర్యాలను ఆమె పరిశీలించారు. అనంతరం కనగల్ ఎంపిడిఓ కార్యాలయంలో మొదటి విడత ఎంపిటిసి, జడ్పిటిసి నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల సందర్భంగా మొదట విడత ఎన్నికలు నిర్వహించనున్న ఎంపిటిసి, జడ్పిటిసి వివరాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మికి తెలియజేస్తూ... నల్గొండ జిల్లాలో మొదటి విడతున నల్గొండ, దేవరకొండ డివిజన్లలోని 18 మండలాలు, 196 ఎంపీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, నోటిఫికేషన్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, నామినేషన్ల సందర్భంగా పాటించవలసిన నియమ, నిబంధనలను ఇదివరకే రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయడం జరిగిందని, ఆర్వోలు, ఏఆర్వోలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ల పరిధిలో పాటించాల్సిన నియమ నిబంధనలు, నామినేషన్ వేసే సమయంలో అనుమతించే వారి సంఖ్య , తదితర అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలిపామని, గురువారం నుండి నామినేషన్లు ప్రారంభమైనందున ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు వాటి విధులను ప్రారంభించాయని, ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైనంత సిబ్బందిని ముందే గుర్తించి శిక్షణ ఇవ్వడం జరిగిందని, శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా జిల్లా ఎస్పీ ద్వారా భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లాలో ఎంపీటీసీ, జడ్పిటిసి,గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు వివరించారు. ఇన్చార్జి డిఆర్ఓ, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి,స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి రాజ్ కుమార్, జడ్పి సీఈవో శ్రీనివాసరావు, డిపిఓ వెంకయ్య, పరిశీలకుల నోడల్ ఆఫీసర్ పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ రమేష్, తదితరులు ఉన్నారు.

## ప్రపంచ విప్లవ వీరుడు చేగువేరా

**59వ వర్ధంతిడివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ**

*నల్గొండ టౌన్ అక్టోబర్ 09, ప్రభాతవార్త:*

నల్గొండ పట్టణ కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు చేగువేరా 59వ వర్ధంతి సందర్భంగా పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్ మాట్లాడుతూ.. విప్లవ వీరుడు చేగువేరా స్ఫూర్తితో డివైఎఫ్ఐ నిరుద్యోగ సమస్య పైన పోరాటం నిర్వహిస్తుంది. ఎక్కడ అన్యాయం జరిగిన ఎదిరించడానికి సిద్ధంగా ఉండు అని నినాదంతో పోరాటం చేసిన చేగువేరా యూత్ ఐకాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటి సబ్యులు పోకల శశిధర్, మాజి ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బీమాగాని గణేష్, డివైఎఫ్ఐ నాయకులు యెడ్ల తరుణ్, సుక్మార్, బూరుగు గోపీకృష్ణ, యాదగిరి, లక్ష్మణ్, గణేష్, నవీన్, రాకేష్, శివ, కిరణ్, శ్రీనివాస్, గణేష్ తధితరులు పాల్గొన్నారు

# రైతుల ధాన్యాన్ని కనీస అందజేయాలి

**. డీఆర్డిఓ శేఖర్ రెడ్డి**

*నల్లగొండ ప్రభాత వార్త అక్టోబరు 9:*

వానకాలం 202526 సీజన్లో డిఆర్డిఏ (సెర్ప్) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు(పీ పీ సిలు) ప్రారంభించబోయే సిబ్బందికి, పీపీసి, వీఓల అధ్యక్షులకు, వీఓఏలకు గురువారం టిటిడిసిలో నల్లగొండ లోని జిల్లా మహిళా సమాఖ్య సమావేశ మందిరంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించి ఈక్రింది అంశాలపై డిఆర్డిఏ శేఖర్ రెడ్డి కూలంకషంగా వివరించారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చెయ్యాలన్నారు. వానకాలం కాబట్టి అకస్మాత్తుగా వర్షాలు పడే అవకాశం ఉంటుంది. రైతులు పి పి సి లో ధాన్యం పోసిన వెంటనే వారి పేరు సీరియల్ బుక్ లో రిజిస్టర్ చేసి వారికి సీరియల్ నెంబర్ ఇచ్చి ఎఫ్ ఏ క్యూ ప్రకారం తేమ శాతం రాగానే తూకం వెయ్యాలన్నారు. రైతులవద్ద నుంచి పట్టాదారు పాస్ బుక్ జీరాక్స్, ఆధార్ కార్డ్ జీరాక్స్ మరియు వాడుకలో ఉన్న రైతు బ్యాంకు పాస్ బుక్ జీరాక్స్ కాఫీలు తీసుకోవాలని, గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసింది రైతుల సంక్షేమం కొరకు మహిళా సంఘాలచేత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతులందరు మన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం అమ్మి ప్రభుత్వం అందిస్తున్న కనీస మద్దతు ధర గ్రేడ్ "ఏ" రూ. 2389, కామన్ గ్రేడ్ రూ.2369 సన్నధాన్యానికి అదనంగా రూ. 500 ఇవ్వడం జరుగుతుందనీ, రైతులందరు వరి ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ ద్వారా తూర్పార పట్టుకొని తాలు మరియు మట్టిపెడ్డలు లేని ధాన్యాన్ని మాత్రమే పీ పీ సి కి తీసుకు వచ్చేలా రైతులకు తెలియజేయాలి. పీ పీ సీ లో రిజిస్ట్రేషన్ సీరియల్ ప్రకారం ఎఫ్ ఏ క్యూ తేమ 17!!లోపు, తాలు, మట్టిపెళ్లలు లేని ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాలి అలా చేయని పక్షంలో ధాన్యం రిజెక్టు అయితే అట్టి పీపీసీ దే భాద్యత ఏఈఓ, ఎఫ్ ఏ క్యూ సర్టిఫై చేసిన ధాన్యాన్ని మాత్రమే తూకం వేయాలి తప్పనిసరిగా ఎఫ్ ఏ క్యు సర్టిఫై చేసిన తర్వాతే మిల్లుకి ధాన్యాన్ని పంపించాలి. ప్రతి రైతు నుండి ఒక ఎకరాకు 32 క్వింటాల్స్ వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. పీ పీ సీ లో రైతులచే 150 బస్తాల నుండి 200 బస్తాల లోపు ధాన్యం ఉండే విధంగా ధాన్యం రాశులు



పోయించాలని హామాలీ చార్జీ క్వింటా ఒక్కటికి జిల్లా యంత్రాంగం నిర్ణయించిన రేటు రూ.45 మాత్రమే రైతుల దగ్గర నుండి ఇప్పించాలి కానీ ఎటువంటి అదనపు డబ్బులు కానీ ధాన్యం కానీ ఇప్పించరాదన్నారు. 40 కిలోల 700 గ్రాములు మాత్రమే తూకం వెయ్యాలి. గన్ని బ్యాగ్స్ భాద్యత చూసే సభ్యురాలు పీ పీ సి కి గన్ని బ్యాగ్స్ రాగానే లెక్కించుకోవాలని, లారీ మిల్లులో అన్లోడ్ కాగనే మరుసటిరోజు సంబందిత సభ్యురాలు వెళ్లి ట్రక్ చిట్ తెచ్చుకోవాలని సూచించారు. ట్యాబ్ ఆపరేటర్ ట్రక్ చిట్ రాగానే ట్యాబ్ ఎంట్రీ కంప్లీట్ చేసి మరుసటిరోజు బిల్ సబ్మిషన్ చెయ్యాలి రైతులకు బిల్లుల చెల్లింపు విషయంలో మన సైడ్ నుంచి ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని, కొనుగోలు కమిటీ సభ్యులు మీయొక్క విధులు మరియు భాద్యతలు నిర్వర్తించి పిపిసి సక్సెస్ఫుల్ నిర్వహించాలి. పీపిసి అప్లికేషను ఫారం కొనుగోలు కమిటీ సభ్యులు మరియు హమాలీలకు పూర్తిగా చదివి వినిపించి వీఓలు తీర్మానం చేసి పంపించాలన్నారు. ఆదేశాలు సిబ్బంది అందరూ పాటిస్తూ పీపీసీలు ప్రారంభించాలని సంబంధిత డీపిఎం లను, ఏపీఎం లను డి.ఆర్.డి.ఓ ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రవణ్ కుమార్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి, డీ పీ ఎం (నాన్ఫామ్) వీరయ్య ఏపీఎం (నాన్ ఫామ్), బి.చంద్రశేఖర్ డిపీఎంలు, జిల్లాలోని అందరు ఏపీఎంలు, సీసీ లు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు జస్టిస్ పై దాడిని ఖండిస్తూ నిరసన

**భువనగిరి రూరల్ అక్టోబర్ 9 ప్రభాతవార్త**

:సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గావాయీ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ మైనార్టీ జర్నలిస్ట్ ఫ్రంట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎండి సుజావుద్దీన్ ప్రజా సంఘాల నాయకుడు భట్టు రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం డి షరీఫ్ లు మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై జరిగిన దాడి భారతదేశ రాజ్యాంగంపై జరిగినట్లే అని దీన్ని ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని అన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దుర్మార్గాపు చర్యల పట్ల ప్రభుత్వాలు కఠినంగా ఉండి రాజ్యాంగ వ్యతిరేక దాడులకు పాల్పడిన వారిని




కఠినంగా శిక్షి ంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ సలహాదారుడు ఇబ్రహీం బియబాని, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ షేక్ హమీద్ పాషా, కోశాధికారి బైరపాక సీరిల్, సహాయ కార్యదర్శి ఎస్ కే హుస్సేన్ , సభ్యులు ఫసిఉద్దీన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రఫీ ఉద్దీన్ గౌరీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంజద్, సిపిఎం పార్టీ నాయకులు మాయ కృష్ణ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ హమాలి చార్జీలను విడుదల చేయాలని సివిల్ సప్లై అడిషనల్ డైరెక్టర్ కు వినతి

**భువనగిరి ,అక్టోబర్ 9 ప్రభాతవాధ్త్న్యం**



కొనుగోలు కేంద్రాల్లో రైతులు చెల్లించిన హమాలి ఛార్జీలపై నెలకొన్న వివాదాన్ని పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య ప్రభుత్వం దృష్టికి గురువారం కీలక అంశాన్ని తీసుకువచ్చింది. గత 2018 నుంచి 2024 రబీ సీజన్ల వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాడి కొనుగోలు కేంద్రాల్లో రైతులు స్వయంగా చెల్లించిన హమాలి ఛార్జీల (లేబర్ చార్జీలు) తిరిగి చెల్లించకపోవడం రైతుల ఆర్థిక స్థితిని తీవ్రంగా దెబ్బతీస్తోందని సమాఖ్య పేర్కొంది.. ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ దూదిపాల విజయపాల్ రెడ్డి సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్రను కలిసి పెండింగ్ లోని వందల కోట్ల రూపాయల హమాలి చార్జీలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర సివిల్ సప్లై కమిషన్ కార్యాలయానికి వెళ్ళగా కమిషనర్ లేకపోవడంతో అడిషనల్ అడిషనల్ డైరెక్టర్ హనుమంతుకే జెండాగే ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు . ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే సుమారుగా 64 కోట్లకు పైచిలుకు అమాలి ఛార్జీలు చెల్లించాల్సి ఉందని అడిషనల్ డైరెక్టర్ కు వివరించారు. రైతులు గత ఎనిమిదేళ్లుగా ప్రతి సీజన్లో తమ కష్టార్జిత పంటను ప్రభుత్వ కేంద్రాలకు సరఫరా చేస్తూ, హమాలి చార్జీలు కూడా భరించాల్సి వస్తోందని, ఇది సామాన్య పేద రైతులకు భరించలేని భారమని ఆయన పేర్కొన్నారు. క్వింటాలు ధాన్యాన్ని తూకం వేసి లారీలోకి ఎగుమతి చేసినందుకు క్వింటల్కి రూ.40 నుంచి 50 రూపాయల వరకు రైతులు చెల్లిస్తున్న ప్రభుత్వం నుంచి రైతులకు దక్కాల్సి న అమాలి చార్జీలు ఏళ్ల తరబడి నుండి అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే 2025 ఖరీఫ్ ప్యాడి కొనుగోలు సీజన్ ప్రారంభానికి ముందే పాత బకాయిలు ఇంకా క్లియర్ కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. హమాలి చార్జీల వసూళ్లలో కూడా పారదర్శకత లోపిస్తోందని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. గత 2018-2024 సీజన్ల హమాలి ఛార్జీలను తక్షణమే విడుదల చేయాలని, 2025 ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే బకాయిల చెల్లింపులపై స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలని, హమాలి చార్జీల వసూళ్లకు సంబంధించి ప్రత్యేక నిబంధనలు, ఆన్లైన్ రికార్డింగ్ వ్యవస్థ రూపొందించాలని, ప్రతి మండలంలో రైతు కేంద్రాలకు అధికారిక మార్గదర్శకాలు జారీ చేయాలని కోరుతూ ఆయన అడిషనల్ డైరెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు.




## విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

**అడ్డగూడూరు, అక్టోబర్ 09 ప్రభాతవార్త:**



ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందిన మండలంలోని జానకీపురంలో గురువారం చోటుచేసుకుంది. రైతు అంబటి శంభయ్యా చెందిన ఎద్దు ట్రాన్స్ఫార్మర్ వద్ద మేత మేసేందుకు వెళ్లి విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే ప్రాణాలను వదిలింది. రైతు బోరున విలపించాడు. మృతి చెందిన ఎద్దు విలువ రూ.80వేల వరకు ఉంటుందని తెలిపాడు. ప్రభుత్వం అదుకోవాలని రైతు కోరాడు.

## భువనగిరిలో మోటార్ సైకిల్ అపహరన

**భువనగిరి రూరల్ అక్టోబర్ 09 ప్రభాతవార్త:**

పట్టణ కేంద్రం లోని 8వ వార్డుకు చెందిన ఎండి ఆరిఫ్ తన మోటార్ సైకిల్ ని (గిళీ302710) రోజు మాదిరిగా ఇంటి ముందు పార్కు చేయగా బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించిన సంఘటన భువనగిరి పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితుని ఫిర్యాదు మేరకు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ కేంద్రంలో వరుసగా వాహనాల దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుమానంగా తిరుగుతున్న వ్యక్తులు కనిపిస్తే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ కోరారు.

## హజరత్ సయ్యద్ లతీఫ్ షావలి దర్గా ఉత్సవాలు ప్రపంచ మానవాళికి ఆదర్శం

ఎంఎల్సీ శంకర్ నాయక్ .. దర్గా ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

**నల్లగొండ ప్రభాతవార్త అక్టోబరు 9:**

మతాలకు అతీతంగా నిర్వహించే హజరత్ సయ్యద్ లతీఫ్ షావలి దర్గా ఉత్సవాలు ప్రపంచ మానవాళికి ఆదర్శం అని, జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎంఎల్సీ శంకర్ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రం లోని క్లాక్ టవర్ సెంటర్ లో ఉన్న హజరత్ సయ్యద్ లతీఫ్ షావలి దర్గా ఉత్సవాలను గంధం ఎత్తి ఉర్సు ఉత్సవాలను ను మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. అన్ని మతాల ప్రజలు మత సామరస్యానికి ప్రతికగ నిలిచే విధంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. అనంతరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ధ్రువా చేశారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి, వన్ టౌన్ సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు, ఎస్సై యర్ర సైదులు, రూరల్ ఎస్సై



సైదాబాబు, మాజీ కౌన్సిలర్లు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఇబ్రహీం, ముతవల్లీలు ఇనాంధాలు, ఉర్సు కమిటీ సభ్యులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## విహారయాత్రలో భాగంగా శ్రీ ముఖ్యనాథ స్వామి దేవస్థానం సందర్శన

**ధర్మసాగర్ అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంముప్పారం గ్రామంలోని చరిత్రాత్మకమైన శ్రీ ముఖ్యనాథస్వామి దేవస్థానంను గురువారం భవిష్య హనుమకొండ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు విహారయాత్రలో భాగంగా సందర్శనకు వచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ పునఃనిర్మాణం వ్యవస్థాపక చైర్మన్ శివసాని ప్రవీణ్ ఆలయం యొక్క చరిత్ర ప్రాముఖ్యత విద్యార్థులకు వివరించారు. అదే విధంగా మన వారస్వత సంపదను ప్రకృతిని కాపాడుకోవాల్సి న బాధ్యత ముందు తరాలకు అందించాల్సి న బాధ్యత మనదే అని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

## ఆదిపత్యశక్తుల కుట్రలను తిప్పి కొడతాం

మా వాటా మాకు దక్కాల్సిందే.

. తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు

**నల్లగొండ, ప్రభాత వార్త అక్టోబరు 9:**

ఈ దేశంలో ఈ రాష్ట్రంలో మేమెంతమందిమో మాకు అంత వాటా మా అణగారిన కులాల వర్గాలు అందరిదీ అదే బాట, జనాభా దామాషా ప్రాతిపదికన ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఈ దేశంలో వచ్చిన ఉద్యమాల ఫలితంగా ఈ రాష్ట్రంలో చేసినటువంటి ఉద్యమాల ప్రభావం కారణంగా ఆనాడు 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిందని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్ అన్నారు. గురువారం స్థానిక నల్లగొండ పట్టణంలోని చౌరస్తా వద్ద ఉన్న పూలే విగ్రహం ముందు 42!! రిజర్వేషన్ పట్ల ఆదిఫత్య శక్తుల కుట్రలు నిరసిస్తూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రం లోపల బీసీలు చేసిన ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ పై రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి గవర్నర్ వద్దకు పంపడం జరిగిందన్నారు. కానీ ఆదిపత్య శక్తులు అడుగడుగునా రిజర్వేషన్ల పెంపును అడ్డుకుంటున్నారని వారన్నారు. ఈ దేశంలోపల ఈ రాష్ట్రం లోపల 60 శాతానికి పైబడి ఉన్న బీసీలు 42 శాతానికి అంగీకరించినప్పటికీ కూడా మా ఫలాలను అడ్డుకోవడం ముమ్మాటికీ ఆధిపత్య శక్తుల కుట్రలే అన్నారు. మేము గొంతమ్మ కోరికలు కోరడం లేదని న్యాయబద్ధంగా మాకు దక్కాల్సి న వాటా కోసం మాత్రమే పోరాడుతున్నామన్నారు. ఇందిరా సహని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 50 శాతం పరిమితి దాటొద్దని ఉందని పదేపదే న్యాయ వ్యవస్థ ముందు ఉంచుతున్నారని, ఇదే ఆదిపత్య శక్తులు ఇదే బిజెపి ప్రభుత్వం ఆధిపత్య వర్గాలకు అనుకూలంగా 2022లో 103 వ రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం పరిమితిని ఉల్లంఘించి ఈడబ్ల్యూఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్లు పొందారని ఇది రాజ్యాంగ ఉల్లంఘన కాదా అన్నారు. భారత రాజ్యాంగంలోనూ చట్టంలోను ఎక్కడ కూడా 50!! రిజర్వేషన్ల పరిమితి దాటొద్దని పేర్కొనలేదని వారన్నారు. నేడు ఈ దేశంలో 5 శాతం లేని ఆధిపత్య శక్తులు 10 శాతం ఫలాలు అనుభవిస్తున్నప్పుడు 70 శాతం ఉన్న బహుజన వర్గాలం 42!! అనుభవించడంలో ఎట్లా అన్యాయమైతుందన్నారు. మా జనాభా ధామాషా ప్రాతిపదికన మా వాటా మాకు అందకుండా ఆధిపత్య శక్తులు కుట్రలు చేస్తున్నారని రాభోయే కాలంలో జరగబోయేది రణరంగమైన యుద్ధమే అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది జోగు నగేష్ ముదిరాజ్ , బిసి రాజ్యాధికార సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ మార్గం సతీష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గడగోజు విజయకుమార్, పట్టణ అధ్యక్షులు చిన్నోజు రాజు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు కన్నబోయిన రాజు యాదవ్, పొగాకు రవికుమార్ యాదవ్, శ్రీకాంత్, తరుణ్ యాదవ్, మహేష్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# పోషకాహారం పై అవగాహన కల్పిస్తున్న సీడిపిఓ చంద్రకళ

.మాడుగులపల్లి,అక్టోబర్ 09(ప్రభాతవార్త



సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 16 వరకు నిర్వహించనున్న పోషణా మాసంలో భాగంగా,గురువారం మండలంలోని కుక్కడం కస్తూర్బా గాంధీ



బాలికల విద్యాలయంలో,పోషకాహారం పై, విద్యార్థినీలలో, వ్యక్తి గత పరిశుభ్రత పై, వాతావరణ పరిస్థితులకనుగుణంగా త్రాగునీటి విషయం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినీలకు అవగాహన కల్పించిన రూరల్ సీడీపీఓ చంద్రకళ.ఈ కార్యక్రమం లో, కేజీబివి స్పెషల్ ఆఫీసర్ వసంత కుమారి,ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మి, నాగమణి ఎంఎల్ఎచ్ పి జ్యోతి, ఏఎన్ఎం మమత అంగన్వాడీ టీచర్లు జాన్సీ, ఊర్మిళ, రజిత పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు




# మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ఆశీర్వదిస్తే ఎంపీటీసీగా పోటీ చేస్తా

.మాడుగులపల్లి,అక్టోబర్ 09(ప్రభాతవార్త



వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆశీర్వదిస్తే, సీనియర్ నాయకులు పొనుగోటి చొక్కారావు, పోకల రాజుల సమన్వయం తో, బొమ్మకల్ ఎంపిటీసీ స్థానం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి గా గెలిచి కానుకగా ఇస్తానని అందుకు,భాస్కర్ రావు ఆశీర్వాదం కావాలని,గత పది సంవత్సరాలుగా,బిఆర్ఎస్ పార్టీ కొరకే,పార్టీ పటిష్టత కొరకే పనిచేశానని, పదవులు ఇచ్చినా ఇవ్వక పోయిన పార్టీకి కట్టుబడి, పార్టీ బలోపేతానికి, గ్రామ స్థాయి నుంచి, మండల స్థాయి వరకు పార్టీ గెలుపు, పార్టీ పటిష్టతకు పనిచేసిన నాంపల్లి జగన్ కు టిక్కెట్ కేటాయించాలని బొమ్మకల్ ఎంపిటీసీ స్థానానికి చెందిన మూడు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు.

# చిన్నారులకు అనుబంధ ఆహారాన్ని అందించాలి

మిర్యాలగూడ. అక్టోబర్ 9 (ప్రభాతవార్త:

ఆరు నెలలు నిండిన చిన్నారులకు తల్లిపాలతో పాటు పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన అనుబంధ ఆహారాన్ని అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ చిలిపి రెడ్డి పద్మ అన్నారు. మిర్యాలగూడ అర్బన్ సిడిపిఒ రేఖల మమత ఆదేశాల మేరకు గురువారం సీతారాంపురం సెక్టర్ పరిధిలోని నందిపాడు క్యాంప్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ మాసోత్సవంలో భాగంగా కిశోర బాలికలు లబ్ధిదారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారంలో చక్కెర, తగ్గించుకొని సమతుల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఒకే రకమైన వంట నూనెను వినియోగించకుండా జాగ్రత్తలు ఊహించడంతోపాటు బయటి పదార్థాల వినియోగాన్ని తగ్గించుకొని పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ శుద్ధమైన త్రాగునీటి వినియోగించుకుని ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు కృషి చేయాలన్నారు. ఆకుకూరలు తాజా కూరగాయలతో చేసిన వంటకాలను



తీసుకోవాలని చిన్నారులకు 10 నెలల వయసు దాటిన తర్వాత ఘన పదార్థాల అనుబంధ ఆహార వినియోగం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జి. సునీత, ఎం. నాగమణి, ఏ. మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు స్పందన, గాయత్రీలు ఎంపి

## క్రీడాకారులను అభినందించిన ప్రిన్సిపాల్ ఉమాదేవి, పిడి ఇందిరారెడ్డి

మిర్యాలగూడ. అక్టోబర్ 9 (ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గం లోని బీసీ గురుకుల దామరచర్ల కళాశాలలో చదువుతున్న జి. స్పందన, సిహెచ్.గాయత్రీలు కబడ్డీ ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉమాదేవి, పిడి ఇందిరారెడ్డి, ఏటిపి నాగలక్ష్మి, పిఇటి సుజాత, అధ్యాపక బృందం రాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఈనెల 10 నుంచి 13 వరకు మహబూబాబాద్ లో జరిగే 69వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు తరుపున పాల్గొనున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసి కళాశాల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బంద్ విజయవంతం చేయాలి

చిలకల వెంకన్న యాదవ్

మిర్యాలగూడ. అక్టోబర్ 9 (ప్రభాతవార్త



బీసీ రిజర్వేషన్ల అమల్లో తాత్సారం చేయడాన్ని నిరసిస్తూ నేడు టీడీపీ చేపట్టిన బంద్ జయప్రదం చేయాలని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిలకల వెంకన్న యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్ల అమలులో కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందన్నారు. ఎన్నికలలో ఓట్ల కోసం హడావుడిగా రిజర్వేషన్లు ప్రకటించి కోర్టు ద్వారా అడ్డగించి బీసీల గొంతు కోస్తున్నారన్నారు. ఎస్సీ,ఎస్టీ బీసీ లను రాజకీయ చైతన్యవంతులు చేసిన పార్టీ టీడీపీ అన్నారు. ఇప్పటికైనా బీసీ ఎస్టీ ఎస్సీలకు సముచిత స్థానము కల్పించగలిగే పార్టీ ఒక తెలుగుదేశం పార్టీ అని, బీసీ ల సంక్షేమం కోసం ప్రకటించిన బంద్ కి అన్ని వర్గాల మద్దతుగా నిలిచి జయప్రదం చేయాలని కోరారు.

# వ్యాధి నివారణ పై అవగాహన

మిర్యాలగూడ. అక్టోబర్ 9 (ప్రభాతవార్త



ఎన్ఎస్పి క్యాంపులో గురువారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.గీతవాణి అధ్యక్షతజరిగిన సమావేశంలో నల్లగొండ జిల్లా పీఎంఓ భగవాన్ నాయక్, డిపిఎంఓ శశికళ లెప్రసీ వ్యాధి నివారణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ మోతిలాల్, హెచ్ఈఓలు వాసు దేవరెడ్డి, ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ రషీద్,సిహెచ్ఓలు, ఎంపిహెచ్ఈఓలు, పీహెచ్ఎన్ఎస్ లు,ఎంపిహెచ్ఎస్ లు, ఎంపిహెచ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీకి లిటిల్ ఫ్లవర్ విద్యార్థి ఎంపిక

మిర్యాలగూడ. అక్టోబర్ 9 (ప్రభాతవార్త



అండర్ 17 రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల పదో తరగతి విద్యార్థి పల్లపు నవదీప్ ఎంపికయ్యాడు. ఈ నెల 6న మిర్యాలగూడ ఎన్. ఎస్. పి. క్యాంప్ ఇండోర్ స్టేడియంలో జరిగిన నేషనల్ స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ -17 జిల్లా స్థాయి బాక్సింగ్ టోర్నీ లో నవదీప్ విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపి కైనట్లు కోచ్ రవీందర్ గౌడ్ గురువారం తెలిపారు. ఈ నెల 10వ తేదీన హన్మకొండలోని ఇండోర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో నవదీప్ జిల్లా తరపున ఆడనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి ని పాఠశాల ప్రిన్సిపాల్ కే. కే. జయరాజన్, డైరెక్టర్ జిన్సీ జయరాజన్, హెచ్. ఎం. సుజయ్ కుమార్, పి. ఈ. టీ లు నీలం రమేష్, ఎం. శివ శంకర్ లు అభినందనలు తెలిపారు.

# విద్యార్థినిలను అభినందించిన మాజీ ఎమ్మెల్యే

దేవరకొండ, అక్టోబర్ 09, ప్రభాతవార్త:



ఇటీవల వెలువడిన మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలలో అర్హత సాధించిన మండలంలోని ధర్మ తండాకు చెందిన మూడవత్ శిరీష, మూడవత్ మేఘన ను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ గురువారం పట్టణంలో ఆయన నివాసంలో శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అండగా ఉంటా అని ఆయన భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు , తదితరులు ఉన్నారు.

# లోటస్ హైస్కూల్ విద్యార్థిని సాయిసహస్ర కు

## ఎం.బి.బి.ఎస్.సీటు అభినందించిన చైర్మన్ వరప్రసాద్

మిర్యాలగూడ అక్టోబర్ 9 (ప్రభాతవార్త

పట్టణంలోని లోటస్ హైస్కూల్లో పదవ తరగతి మొదటి బ్యాచ్ కు చెందిన వెంపటి సాయి సహస్ర అనే విద్యార్థిని ప్రతిభ కనబరిచి ఇంటర్ తర్వాత నేరుగా జాతీయస్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 1711 వ ర్యాంక్ సాధించి ఎం.బి.బి.ఎస్. మెడిసిన్ సీటును దక్కించుకుంది. ఈ సందర్భంగా లోటస్ విద్యాసంస్థల చైర్మన్ బి. వరప్రసాద్ ఆధ్వర్యంలో సాయి సహస్ర కు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థినికి స్వీట్లు తినిపించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ వెంకన్న, అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి, పవన్ కుమార్, నాగుల్ మీరా, వెంకన్న, అజీముద్దీన్, సురేష్, శ్రీనివాస్, జావెద్, లతీఫ్, సతీష్, సరిత, కావ్య, పిఈటి.సతీష్ తదితరులు



# రిటైర్డ్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం



**హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 9, ప్రభాత వార్త :**

రిటైర్డ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరి ష్కరించడంలో తెలంగాణ ప్రభు త్వం ఘోరంగా వైఫల్యం చెందిం దని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య ఆరోపించారు. గురువారం హుజూర్ నగర్ మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సర్వసభ్య సమావేశం పెన్షనర్ల భవన్లో సంఘం అధ్యక్షు లు చెన్న సోమయ్య అధ్యక్షత న నిర్వహించారు. ఈ సందర్భంగా రావెళ్ల సీతారామయ్య మాట్లా డుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల వ్యతిరేక ప్రభుత్వా న్ని ఎన్నడూ చూడలేదని దు య్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒకటో తారీఖున వేతనాలు మినహా పెండింగ్ సమస్యలేవి పరిష్కారం కాలేదని విమర్శించారు. హెల్త్ కార్డు అమలు విధి విధానాలను రూపొందించడంలో ప్రభుత్వం నాన్చివేత ధోరణి సరైనది కాద న్నారు. ఉద్యోగుల డిఏ, పిఆర్సి గురించి మాట్లాడే అవకాశం తెలంగాణలో లేదన్నారు. జేఏసీ పునరుద్ధరణ జరిగినప్పటికీ ఉద్యోగులతో చర్చలు జరిపేందు కు ప్రభుత్వం ముందుకు రాకపో వడం అప్రజాస్వామికమన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి 11 మండలాలకు కార్యవర్గాలు ఏర్పడినట్లు తెలిపారు. అన్ని మండలాలకు పక్కా భవనాలు నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఈ నెల చివరి వరకు జిల్లా కార్య వర్గం నిర్మాణం పూర్తవు తుందని తెలిపారు. మండల కార్యవర్గాలు ఆదర్శంగా పనిచేసి సభ్యులకు సేవలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ సుదర్శన్ రెడ్డి ,రాంబాబు, సంఘ నాయ కులు హమీద్ ఖాన్, వీరారెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, అంకతి అప్ప య్య, మొహినుద్దీన్, రఘు, జూ లకంటి నర్సిరెడ్డి, చంద్రశేఖర్ ధర్మారి వెంకటేశ్వర్లు, ఎం ఎస్ ఎ న్ రాజు, కెవిఎన్ మూర్తి, జక్కుల వెంకటేశ్వ ర్లు, వేనేపల్లి శ్రీను, నా గయ్య తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి



**హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 09,ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ మండల స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డు బ్రోచర్ ఆవిష్కరించి, ఇంటింటికి తిరిగి పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంటెద్దు నర్సింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని ఆరు గ్యారంటీలతో గద్దెనెక్కి రైతులను, మహిళలను, నిరుద్యోగులను, సబ్బండ వర్గాలను మోసం చేసిందన్నారు.స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంగా పని చేసి ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఎన్నుకోవాలని అన్నారు. ప్రజలు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో కెసిఆర్ పాలన రావాలంటే స్థానిక ఎన్నికలే అందుకు పునాదులు వేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని ,ఎన్నికలు ఏవైనా బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ కెఎల్ఎం రెడ్డి , షేక్ అలీ , పత్తిపాటి రమ్య నాగరాజు , గువ్వల వీరన్న, చీకూరి రాజారావు ,పల్లె నాగిరెడ్డి , మల్లెపల్లి వీరబాబు, కామిశెట్టి వెంకటేశ్వర్లు , కట్ట సతీష్, మాడుగుల పరశురాం , సాముల మట్టారెడ్డి ,ఉస్తేల లింగారెడ్డి, వీరమల్ల సుందరయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో నిరక్ష్యం వహించొద్దు..ఆర్డీవో



**హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 09,ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లో నిరక్ష ్యంగా వ్యవహరించొద్దని, అధికారులు పక్షపాతం లేకుండా బాధ్యతగా పనిచేయాలని ,ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. గురువారం హుజూర్ నగర్ ఎంపీడీవో కార్యాలయములో జెడ్పిటిసి ,ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల విధులు నిర్వర్తించే సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎవరికి నిర్దేశించిన విధులను వారు సమయా నుసారం హాజరై బాధ్యతగా నిర్వర్తించాలని చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేటట్లు అధికారులు బాధ్యతలు నిర్వర్తించా లని సూచించారు . విధుల్లో అలసత్వం, పనిలో నిరక్ష ్యం వహిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. సిబ్బందికి ఎలాంటి సెలవుల మినహాయింపులు ఉండవని, తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని ఆదేశించారు. ఈ నెల 13 నుంచి దాఖలు చేయనున్న నామినేషన్ల ప్రక్రియకు అన్నీ ఏర్పాట్లు చేయాలని ఇంచార్జ్ ఎంపీడీవో ని ఆర్డీవో ఆదేశించారు . నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల లోపు ఎవరు ఉండ కుండా చూడాలని ఎస్ ఐ బి మోహన్ బాబు కు సూచించారు .నామినేషన్ లు స్వీకరించేటప్పుడు పార్టీ అభ్య ర్థుల తో ఎన్నికల నియమావళి, అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. జెడ్పిటిసి నామినేషనల దరఖాస్తు లను స్వీకరణ కొరకు ఒక ఆర్వో , ఎంపీటీసీ స్థానాల నామినేషనల అభ్యర్థుల స్వీకరన కొరకు ఇద్దరు ఆర్వో లను ,ఇద్దరు ఏ అర్వో లను , రిజర్వు లో ఒక ఆర్వో,ఒక ఏఆర్వో లను నియమించినట్లు తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ నాగార్జున రెడ్డి , ఎంపీడీవో లావణ్య ,డీటీ నాగేందర్, అగ్రికల్చర్ ఏడీఏ బి రవి , పి శ్రీనివాస్ , ఎస్ఎం జహార్ ఆలం ,బి శ్రీనివాసరెడ్డి , సూపరిండెంట్ శ్రీనివాసరెడ్డి , పంచాయతీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు

# 22 మంది విద్యార్థులకు సోకిన కామెర్లు

## .ఓ ప్రైవేట్ స్కూల్ లో పిల్లలకు అస్వస్తత...

**మేళ్లచెరువు,అక్టోబర్09,ప్రభాతవార్త:**

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో జాండీస్(కామెర్ల వ్యాధి) కలకలం రేపింది.స్థానిక ఆరెంజ్(కృష్ణవేణి) పాఠశాలలో 22 మంది విద్యార్థులకుకామెర్ల వ్యాధి సోకినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.దీంతో హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు.ఈ మేరకు గురువారం డిఎంహెచ్ ఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలోని టీం ఆరెంజ్ స్కూలో తనిఖీలు చేపట్టారు.ఆహారపదార్థాల నాణ్యత,త్రాగు నీరు,శానినేషన్ ను పరిశీలించారు.అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ,గత సెప్టెంబర్ నుండి 22 మంది స్టూడెంట్లు కామెర్ల వ్యాధిబారిన పడి ట్రీట్మెంట్ తీసుకున్నట్లు గుర్తించామని అన్నారు.పది చోట్ల డ్రింకింగ్ వాటర్ శాంపిల్స్ సేకరించి టెస్ట్ లకు పంపనున్నామని అన్నారు.ఇది ఒకరి నుండి మరొకరి సోకే ప్రమాదం ఉండటంతో పేరెంట్స్ కి కూడా టెస్ట్ లు చేసి అబ్జర్వేషన్ లో ఉంచామని అన్నారు.రెండ్రోజులుగా స్కూల్ లో క్యాంపులు నిర్వహిస్తున్నామని,యాజమాన్యానికి సూచనలు



చేశామని తెలిపారు.కాగా,అదే స్కూల్ ఆధ్వర్యంలో నడుస్తున్న వాటర్ ప్లాంట్ నుండి నీటి సరఫరా జరగగా,వ్యాధి లక్షణాలు బైట పడటంతో మరో వాటర్ ప్లాంట్ నుండి నీటి సరఫరా చేసినట్లు ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి తెలిపారు.పేరెంట్స్ ను సంప్రదించి వివరాలు సేకరిస్తున్నమని అన్నారు.కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ నాజియా,డిప్యూటీ డిఎంహెచ్ ఓ జయమనోరమ,మెడికల్ ఆఫీసర్ సీతామహాలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా శ్రీ సాయి నాధుని పల్లకి సేవ ఉత్సవము



**మేళ్ళచెర్వు అక్టోబర్ 09 ప్రభాత వా**

స్థానిక శ్రీ షిరిడి సాయి బాబా ఆలయములో గురువారం సందర్భంగా పల్లకి సేవా ఉత్సవములు, అభిషేకములు, అర్చనలు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణ, గుడి సేవలు, విషేశ అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆటో క్యాబ్ డ్రైవర్లకు భద్రత కల్పించాలి.... ధనుంజయ నాయుడు

**నేరేడుచర్ల అక్టోబర్ 9 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆటో క్యాబ్ డ్రైవర్లకు భద్రత కల్పించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు గురువారం కోరారు,ఏపీ మాదిరిగా తెలంగాణలో కూడా ఆటో క్యాబ్ డ్రైవర్ లను యజమానులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు, ఎన్నికల సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు ఆటో డ్రైవర్లకు , క్యాబ్ డ్రైవర్ల కు జీవిత భద్రత కల్పిస్తామని ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని విస్మరించడం వల్ల రాష్ట్రంలో నిఆటో క్యాబ్ డ్రైవర్ల జీవన పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నందున వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు, మహిళలకు 2500 ఇస్తామని విద్యార్థినులకు ఎలక్ట్రికల్స్ స్కూటీ ఉచితంగా అందిస్తామని 57 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి నెలకునాలుగు వేల పింఛన్ తదితర హామీలు అమలుకు నోచుకోలేదని అన్నారు,

# ఘనంగా చేగువేరా వర్ధంతి



**నేరేడుచర్ల అక్టోబర్ 2 ప్రభాతవార్త**

విప్లవ వీరులు చేగువేరా 58వ వర్ధంతి ని నేరేడుచర్లలో గురువారం ఏఐవై ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు చేగువేరా చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఏఐవైఎఎ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మాట్లాడుతూ చేగువేరా అంటే ఒక అలజడి అని అతని పోరాటం ఒక ఆత్మవిశ్వాసం అని సరిహద్దులేని ప్రపంచాన్ని కోరుకున్న మహా మనిషి అని అన్నారు , స్వేచ్ఛ ప్రపంచం కోసం పోరాడి ప్రజా సమస్యల పరిష్కారంగా ప్రజా పోరాటాలే శ్వాసగా జీవించిన విప్లవ వీరుడు చేగువేరా జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కేవలం టీ షర్టు పైన అతని బొమ్మ వేసుకుంటే ఒరిగేది ఏమీ లేదని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి యువకుడు ముందుకు రావాలని నేడు కేంద్రంలో అధికారులు ఉన్న మతోన్మాద ఫాసిస్ట్ పార్టీ చేస్తున్న నియంతృత్వంకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు అమరారపు పున్నయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఎస్.కె మదర్ దళిత హక్కుల పోరాట సమితి పట్టణ అధ్యక్షుడు చందమళ్ళ నవీన్ ఇన్సాఫ్ పట్టణ అధ్యక్షుడు పులి సాహెబ్ దళిత నాయకులు జి శ్రీనివాస్ పాల్గొన్నారు

## నామినేషన్ సెంటర్లను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

**నిర్వహణ పట్ల మండల ఆర్వో ను అభినందించిన హనుమంతరావు**

**గ్రూపు చర్చ,మాస్టర్ ట్రేనర్స్ సూచన తీసుకోవాలని సలహా**

**రాజాపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**



జెడ్పిటిసి,ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ సెంటర్ రాజపేట మండల పరిషత్ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా సందర్శించారు.మండల ఆర్వో శాంత నిర్మల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు.జెడ్పిటిసి నామినేషన్ సెంటర్,అనంతరం ఎంపిటీసీల నామినేషన్ కేంద్రాలైన నాలుగు సెంటర్లను ఆయన పరిశీలించి ఆర్వో,ఏఆర్‌ఓ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.గ్రూపు చర్చ, మాస్టర్స్ ట్రైనర్స్ ద్వారా అనుమానాలు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.



నామినేషన్ దాఖలు సమయంలో అభ్యర్థితో పాటు మరో ఇద్దరు మాత్రమే అనుమతి ఇవ్వాలని నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద పోలీసుబందోబస్తు తప్పక ఏర్పాటు చేయాలన్నారు. మొదటివిడత ఎన్నికల్లో 10 జెడ్పిటిసి,84 ఎంపిటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. పోటీ చేసే అభ్యర్థులు తమ అనుమానాల నివృత్తికోసం హెల్ప్‌డెస్క్ ను వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్‌వోలు చందా రమేష్, విజయ్,పి.శ్రీనివాస్,వెంకటరమణ,ఏఆర్వోలు పరమేష్,రాజు,ఎం.శ్రీను, సుబ్బరాజు తదితరులున్నారు.బందోబస్తు అంశాల విషయంపై ఎస్సై అనిల్ కుమార్ కు తగు సూచనలు ఇచ్చారు.అంతకుముందు యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్ నామినేషన్ సెంటర్ ను పరిశీలించారు.

## తుర్కపల్లి లో రెండు ఎంపీటీసీల నామినేషన్లు దాఖలు

**తుర్కపల్లి ,అక్టోబర్ 9, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలకు ఉదయం 10 గంటలకు ఎన్నికల నోటిఫికేషన్ జెడ్పిటిసి ఆర్వో, మండల ప్రత్యేక అధికారి,జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ పిండిగా జానయ్య, ఎంపిటీసీల ఆర్వోలు కే రవీందర్, బి సత్యం, మనోహర్ బాబు లు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని, 9 తారీకు నుండి 11 తారీఖు వరకు ప్రభుత్వ సెలవు దినం అయినప్పటికీ రిటర్నింగ్ అధికారికి లేదా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారికి అందజేయాల్సి ఉంటుందని అన్నారు. నామినేషన్ పత్రాలను కార్యాలయంలో అందజేయనున్నట్లు తెలిపారు. నామినేషన్ల పరిశీలన 12వ తేదీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం రోజున రుస్తాపురం, ములకలపల్లి కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీరామ్మూర్తి, బాలు యాదవ్ లు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. జడ్పిటిసి, ఎంపిటీసీల ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

### ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్



తురకపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ నిర్వహించడానికి అధికారులు, పోలీసులు అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పలు సూచనలను, సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ వినోద్ రెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్ ,సంతోష్, ఎంపిటీసీల అసిస్టెంట్ ఆర్వోలు వై రవీందర్, బి శ్రీనివాస్ రెడ్డి, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిని పట్టుకున్న పోలీసులు

**తుర్కపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో టాటా ఏస్ వాహనంలో బ్రౌన్ టేపు వేసిన రెండు కవర్లలో సుమారు 1.460 కిలో గంజాయి దొరికిందని ఎస్సై తగ్గియుద్దీన్ తెలిపారు. గురువారం తుర్కపల్లి పోలీస్ స్టేషన్లో ఆయన వివరాలు తెలుపుతూ విశ్వసనీయ సమాచారం ప్రకారం వాహనంలో అక్రమంగా గంజాయి రవాణా జరుగుతుందని తెలుసుకొని ములకలపల్లి గ్రామ పరిధిలో టాటా ఏస్ వాహనాన్ని తనిఖీ చేయగా గంజాయి దొరికిందని, నిందితులు ఒడిస్సా రాష్ట్రం నుండి రైల్లో కాగేష్ అనే వ్యక్తి నుండి గంజాయిని సేకరించి అమ్ముతున్నారని, అట్టి నిందితులు మడావత్ చరణ్, గుగులోతు తరుణ్, బిబియా నాయక్ తండాకు చెందిన వారిని తెలిపారు. 1.460 కిలోల గంజాయి, టాటా ఏస్ వాహనం, రెండు మొబైల్ ఫోన్ లను స్వాధీనం



చేసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి తరలిస్తున్న ముఠాను పట్టుకోవడం పట్ల భువనగిరి జోన్ డీసీపీ అక్షాన్స్ యాదవ్, ఏసీపీ శ్రీనివాస్ నాయుడు, యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్ లు ఎస్ఐ తక్యుద్దీన్ , పోలీసులను అభినందించారు.

## శ్రీ లక్ష్మీ నృసింహుని ఆదాయము రూ.12,27,820

**యాదగిరి కొండ, అక్టోబర్ 09 ,ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం రోజు వారి ఆదాయం లో భాగంగా గురువారం ఆదాయం రూ, 12,27,820/వచ్చింది.వివరాలు ఇలా ఉన్నాయి.కల్యాణ కట్ట.రూ,44,500/,ప్రధానబుకింగ్.రూ,71,050/,కైంకర్యాలురూ,1,400/,సుప్రభాతం.రూ,4,200/, బ్రేక్ దర్శనం. రూ,86,700/,శ్రీసత్యనారాయణ వ్రతాలు.రూ,37,000/,వాహన పూజలు. రూ,9,100/,వి.ఐ.పి దర్శనం 150/.రూ,1,35,000/,ప్రచారశాఖ .రూ,6000/,పాతగుట్ట.రూ,13,620/,కొండపైకి వాహనప్రవేశం. రూ, 1,50,000/, యాదఋషి నిలయం.రూ,36,521/,సువర్ణపుష్ప అర్చన. రూ, 37,200/,శివాలయం.రూ, 4,000/,శాశ్వత పూజలు.రూ, 15,000/,పుష్కరిణి.రూ,350/,ప్రసాదవిక్రయం.రూ,4,94,460/,లాకర్స్. రూ,260/,అన్నప్రసాదం.రూ,81,459/ ఈ మేరకు దేవస్థానం ప్రకటన లో తెలిపింది.




## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ జరగాలి

**ఆలేరు, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**



జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికలనామినేషన్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఏసిపి శ్రీనివాస్ నాయుడు సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న తొలివిడత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఆలేరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సీఐ యాలాద్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భద్రతా బందోబస్తును ఏసీపీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ కేంద్రం చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నామినేషన్ వేయడానికి అభ్యర్థితో పాటు ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు.అలాగే జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్‌ల కోసం వేర్వేరు రెండు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు.అధికారులు,రాజకీయ నాయకులు ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ వినయ్, కానిస్టేబుళ్లు మహేష్, చంద్రశేఖర్, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేసిన లక్షణ్

**రాజపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలో గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన ఎర్ర గోకుల యాదమ్మ కుటుంబానికి గురువారం ఫౌండేషన్ అధినేత గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమం లో మిత్రులు చెలిమిడి వెంకటేష్, ఎర్రగోకుల జస్వంత్, ఎర్ర గోకుల మల్లేష్,బిక్షపతి,ఎర్రగోకుల నాగార్జున,సున్నంబట్టి రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్,గౌటే కృష్ణ, గౌటే భాస్కర్,గౌటే అరుణ్,మహేష్, నాగరాజు తదితరులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

**చక్కగా విధులు నిర్వర్తిస్తున్న ఏఎన్ఎం, ఆశాలకు సత్కారం**

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**

ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన చికిత్స అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం యాదగిరి గుట్ట మండలం మల్లాపురం గ్రామంలో పల్లె దవాఖాన ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడారు.దవాఖాన లో ఐపీ ఓపి రిజిస్టర్ లను తనిఖీచేశారు. రోజు ఎంత మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.గత నెలలో ఈ పల్లె దవాఖాన పరిధిలో ఎన్ని డెలివరీ లు అయ్యాయి, ఏ ఆసుపత్రుల లో అయ్యాయో అని ఆరా తీశారు,ఈ నెలలో ఎన్ని ఈ డి డి లు ఉన్నాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.పల్లె దవాఖా న లో పరిశుభ్రంగా ఉంచుకోవడం,వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించడం చేస్తున్న ఎంఎల్ఎచ్పి డాక్టర్ ఆర్ మూల్యాంక, ఆస్పత్రిలో సక్రమంగా విధులు నిర్వహిస్తున్న ఏ ఎన్ మ్ లు,ఆశ కార్యకర్త ని కలెక్టర్ అభినందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు వైద్య శిబిరం

*ప్రభాతవార్త సుబేదారి:*

జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. కే. పట్టాభి రామారావు గారి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అద్వర్యం లో మరియు జిల్లా వైద్య ఆరోగ్య అధికారుల సహకారం తో సహృదయ వృద్ధాశ్రమం లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో వృద్దులకు జనరల్ ఫిజిషియన్, ఈ.సి.జి (గుండె యొక్క విద్యుత్ సంకేతాలను రికార్డ్ చేసే పరీక్ష) మరియు నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి, శ్రీమతి క్షమా దేశ్పాండే గారు, సి.హెచ్. శ్రావణ స్వాతి జూనియర్ సివిల్ జెడ్జి, మొహమ్మద్ ఫర్హానా అహ్మద్ జూనియర్ సివిల్ జెడ్జి, చెన్ను లీల నాగ సుష్మిత జూనియర్ సివిల్ జెడ్జి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా ఏ అప్పయ్య గారు, జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జె జయంతి గారు, డా మొహమ్మద్ అజీత్ జనరల్ ఫిజిషియన్, డా అరుణకుమారి నేత్ర వైద్యులు, డా సృజన క్యాంపు ఇన్ ఛార్జ్, డా రవీందర్ రెడ్డి ఆప్తోమెట్రిక్ అధికారి మరియు ఈ.సి.జి. టెక్నీషియన్ విజయ్ కాంత్, అశోక్ రెడ్డి జిల్లా మాస్ మీడియా అధికారి మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వైష్ణవి

*ప్రభాత వార్తా సుబేదారి:*

మహబూబాబాద్ లో శనివారం నుంచి జరిగే అండర్ 19 జూనియర్



కళాశాలలో రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ కు ఏబీవీ జూనియర్ కాలేజ్ లో సిఈసి మొదటి సంవత్సరంలో చదువుతున్న వైష్ణవి సెలెక్ట్ అయ్యింది. కళాశాల సెక్రటరీ డాక్టర్ చందా విజయ్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ విజేందర్ రెడ్డి, వైష్ణవిని సన్మానిస్తూ ప్రోత్సాహకంగా వెయ్యి రూపాయలు అందజేశారు. కళాశాల స్టాఫ్ అనిత,సంజీవ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసరావు,శ్రీధర్, శ్రీనివాస్, చందీశ్వర్ ఫిజికల్ డైరెక్టర్ బరుపాటి గోపి విద్యార్థిని అభినందించారు .

# 42 శాతం బిసి రిజర్వేషన్ లపై హైకోర్టు స్టే సబబు కాదు

**బహుజన సమాజాన్ని అణిచివేసేందుకు అగ్రవర్ణ ఆదిపత్యాల కుట్రలు 10 శాతం ఈడబ్ల్యుయస్ రిజర్వేషన్ కోటాతో 60 శాతం సుప్రీంకోర్టు సీలింగ్ దాట లేదా సమాజం లో 56 శాతం బిసి లు ఉండి 42 శాతం రిజర్వేషన్ల పై ఎందుకు ఈ కుట్రలు ఎక్కడికక్కడ నేడు, రేపు ,నిరసనలకు యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు**

*అక్టోబర్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

సమాజం లో 56 శాతం ఉన్న బిసిలను అన్ని రంగాల్లో అణిచివేత కు గురి చేస్తూ విద్య, వైద్య, ఉద్యోగం, ఉపాధి రంగాలతో పాటు, రాజకీయ రంగం లో జనాభా నిష్పత్తి ప్రకారం వనరులు రాకుండా, రాజకీయ అధికారం లేకుండా స్వతంత్ర భారత దేశంలో అణిచివేసేందుకు సాగుతున్న కుట్రల్లో భాగమే అనేక పోరాటాల ఫలితంగా 42 శాతం బిసి లకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కు జివో 9 ని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన అది నిలబడదు, రాజకీయ పునరేకీకరణ ద్వారా మాత్రమే సాధ్యం అని తెలిసిన కాలయాపన చేస్తూ అట్టి రిజర్వేషన్ పై హైకోర్టులో స్టే రావడానికి కారణం పాలక కాంగ్రెస్ తో పాటు ఈ దోపిడీ అగ్రవర్ణ ఆధిపత్య పార్టీ లందరి పాత్ర ఉందని ఇది బహుజన సమాజం యొక్క ఆత్మగౌరవం పై సాగుతున్న దాడి అని యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తూ ఉన్నది. ఈ బిసి రిజర్వేషన్ 42 శాతం రాజ్యాంగం లోని 9 వ షెడ్యూల్ లో చేర్చితనె రక్షణ ఉంటుంది అని తెలిసిన ఈ దోపిడీ అగ్రవర్ణ పాలకవర్గ పార్టీలు చీమ కుట్టినట్లు గా లేకుండా వ్యవహరించాయని, ఈ కుట్రల ఫలితమే హై కోర్టు స్టే అని యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. యంసిపిఐ ( యు) శ్రేణులు ఎక్కడికక్కడ కలిసి వచ్చే బహుజన శ్రామిక వర్గం తో కలిసి అక్టోబర్ 10 , 11 తేదీలలో నిరసన ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.



# అల్లూరి జిల్లాలో అద్భుతం - మానవ రూపంలో తియ్యదుంపలు

*.హసన్ పర్తి, అక్టోబర్ 9, ప్రభాతవార్త.*



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చౌడుపల్లి గ్రామంలో ఒక విశేషం చోటుచేసుకుంది. రైతు పొలంలో పండిన తియ్యదుంపలు (చిలకడదుంపలు) మానవ రూపాన్ని పోలి ఉండటం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది గ్రామస్తులు ఆసక్తిగా వీటిని చూడ టానికి తరలివస్తున్నారు. కొందరు ఇవి సహజ ప్రకృతి అద్భుతమని భావిస్తే, మరికొందరు దీన్ని దేవుని సంకేతంగా భావిస్తున్నారు. రైతు కుటుంబం కూడా ఇంతకు ముందెన్నడూ ఇలాంటివి తమ పొలంలో పండలేదని చెబుతోంది. తియ్యదుంపలు మానవ ముఖం, చేతులు, కాళ్ల ఆకృతుల్లా కనిపించడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే హసన్ పర్తి, అక్టోబర్ 9, ప్రభాతవార్త.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీ 55వ డివిజన్ బ్యాంక్ కాలనీ అధ్యక్షుడు పోరిక శ్యామ్ రుక్మిణి కుమారుడు సందీప్ ఆశ ల వివాహపు విందు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, కొంక హరిబాబు, గడ్డం అరుణ్, హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు వీర సుధాకర్, సుమంత్ యాదవ్, అఖిల్ పాల్గొన్నారు

# సుప్రీం కోర్ట్ దళిత సిజెఐ గావాయ్ పై జరిగిన దాడిని ఖండించిన ఎం ఆర్ పి ఎస్ నాయకులు

*ధర్మసాగర్ అక్టోబర్ 9 (ప్రభాతవార్త):*

ధర్మసాగర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొడ్డు దయాకర్ మాదిగ విచ్చేసి మాట్లాడుతు ఈ రాష్ట్రంలో ఈ దేశంలో దళితుల పై అనేక రకాలుగా దాడులు దౌర్జన్యాలు హత్యలు హత్యాచారాలు జరుగుతున్నాయని కాని ప్రభుత్వాలు పాలకులు మాత్రం చూసి చూడనట్లుగ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని అందుకు నిదర్శనమే మొన్నటికి మొన్న ఇద్దరి దళితుల పై జరిగిన దాడులు అన్నారు.సుప్రీం కోర్టు దళిత చీఫ్ జస్టిస్ అఫ్ ఇండియా గవాయ్ పై చెప్పుతో దాడి తెలంగాణ రాష్ట్రంలో దళిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గార్ల పై మాటల దాడి జరిగిందని కావున నిత్యం భారత దేశంలో ఏదో ఒక ప్రాంతంలో దాడులు జరుగుతూనే ఉన్నాయనీ పైకి మాత్రం దళితులకు అన్నీ ఉన్నాయంటున్నారు కాని దాడులు మాత్రం తప్పడం లేదనీ కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై దాడులు జరగకుండా బలమైన చట్టాలు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు పాడిశెట్టి ప్రతాప్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ ఎంఎస్పి మండల అధ్యక్షులు ఎండి శంషుద్దీన్ ఎం ఆర్ పి ఎస్ మండల ఉపాధ్యక్షులు సింగాపురం పవన్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ మండల నాయకులు గొల్లపల్లి అనిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు బొక్క ప్రేమ్ నక్క ప్రవీణ్ గబ్బెట సిద్ధు గంగారపు ప్రదీప్ టిల్లు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

*హసన్ పర్తి, అక్టోబర్ 9, ప్రభాతవార్త.*



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీ 55వ డివిజన్ బ్యాంక్ కాలనీ అధ్య క్షుడు పోరిక శ్యామ్ రుక్మిణి కుమారుడు సందీప్ ఆశ ల వివాహపు విందు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియో జకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, కొంక హరిబాబు, గడ్డం అరుణ్, హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు వీర సుధాకర్, సుమంత్ యాదవ్, అఖిల్ పాల్గొన్నారు

# ఈ నెల 12 ఆదివారం రోజు 5 సం లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్ప

*అక్టోబర్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



కేంద్ర, రాష్ట్ర ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు , జిల్లా కలెక్టర్ గారి సూచనలకు అనుగుణంగా ఈ నెల 12 ఆదివారం రోజు అప్పుడే పుట్టిన పాప నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు తల్లిదండ్రుల బాధ్యత తీసుకొని పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించి.. పోలియో నిర్మూలనకు సహకరించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య ఒక ప్రకటనలో ప్రకటనలో తెలిపారు. భారతదేశం లో గత 14 సంవత్సరంల నుండి పోలియో కేసు నమోదు కానప్పటికీ రాష్ట్రంలోని పట్టణ జనాభా అధికంగా ఉన్న హనుమకొండ జిల్లాతో పాటు మొత్తం ఐదు జిల్లాలలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని , 12న జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల వయసు గల (84301 ) పిల్లలకు పోలి యో చుక్కలు వేసేందుకు (472 ) బూతులు ( 17)బస్టాండ్లు, రైల్వే స్టేషన్ లాంటి(ట్రాన్సిట్ పాయింట్లు మొబైల్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ ఏ మహేందర్ కార్యక్రమాన్ని పర్యవేక్షి స్తున్నారని , జిల్లాకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేశారని ఆయన అన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గురువారం జూమ్ ద్వారా వైద్యాధికారులు,సూపర్వైజర్స్ తో డీఎంహెచ్,డీఐఓ సమావేశం నిర్వహించారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండించాలి

**ఆలేరు, అక్టోబర్ 9 (ప్రభాతవార్త)**

దేశంలో ఆర్.ఎస్.ఎస్, బీజేపీ మతోన్మాద అరాచకశక్తుల దాడులు పెరుగుతున్నాయని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్ అన్నారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై బూటు విసరడం అత్యంత కిరాతక చర్య అని ఆయన పేర్కొన్నారు.ఈ ఘటనను దేశ ప్రజలు,ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా పరిగణించాలని అన్నారు.గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీజేపీ పాలనలో రాజ్యాంగ వ్యవస్థలు పార్టీ అనుబంధ సంస్థలుగా మారుతున్నాయి.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకపోతే ప్రజల పరిస్థితి ఏమిటి?"అని ప్రశ్నించారు. దళిత ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరగడం ప్రజలపై దాడిగా




భావించాలని,ఇది ఆర్.ఎస్.ఎస్,బీజేపీ ప్రజాస్వామ్య వ్యతిరేక అజెండాకు నిదర్శనమని ఆయన తెలిపారు.ప్రజలు ఐక్యంగా ఈ మతోన్మాద శక్తులను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి,జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,ప్రజా సంఘాల నాయకులు చిరబోయిన కొమురయ్య,అన్‌రెడ్డి బాల్‌రెడ్డి, మామిడాల బాలమల్లేష్,ఇక్కిరి శ్రీనివాస్,చింతకింది సత్యనారాయణ, వంగాల నర్సింహారెడ్డి, దార యాదగిరి, కల్లెపు చంద్రయ్య, ఇక్కిరి బీరయ్య, కోల క్రాంతి, సుంచు రాములు, సుంచు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

**నడిగూడెం, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**



మండలానికి చెందిన మహిళ అదృశ్యం అయినా సంఘటన చోటుచేసు కుంది.ఎస్సై అజయ్ కుమార్ కథనం ప్రకారం సంఘటన పూర్వాపరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన పఠాన్ జానీ బేగం కూలి నిమిత్తం ఖమ్మం జిల్లా కూసుమంచి కి వెళ్ళింది.ఈనెల 7వ తేదీన కూలికి వెళ్ళిన ఆమె నేటి వరకు తిరిగి ఇంటికి రాలేదు.కూలికి వెళ్ళేటప్పుడు జానీ బేగం నీలిరంగు చీర ధరించి ఉంది.ఎత్తు 4.5 ఫీట్లు ఉంటుంది.చామన చాయ రంగులో ఉంటుందని ఎస్ఐ తెలిపారు.మహిళ భర్త జాఫర్ ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పొగాకు వాడకంతో ఆర్థిక ఆరోగ్య నష్టాలు:డాక్టర్ మోసెస్ రాజ్

**రాజపేట, అక్టోబర్ 9,ప్రభాతవార్త:**



పొగాకు వాడడం వల్ల ఆరోగ్య, రానా నష్టం తో పాటు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందని రాజపేట ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మోసేస్ రాజ్ అన్నారు. గురువారం రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఉన్నత పాఠశాల లో డాక్టర్ మోసెస్ రాజ్ అధ్యక్షతన పొగాకు రహిత యూవత 60 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. పొగాకు వాడకాన్ని ఆపడం వల్ల కలిగే లాభాలు కూడ విద్యార్థులకు వివరించారు.పొగాకురహిత మండలం గా ప్రకటించాలని స్థానిక వైద్యాధికారి మోసెస్ రాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ భీకునాయక్, పి. హెచ్. ఎన్. ప్రేమలత, హెచ్. వి. విజయలక్ష్మి. హెచ్. ఎ. ఉపేందర్, ఏఎన్ఎం అనిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ**

**రాజాపేట అక్టోబర్ 9 ప్రభాతవార్త:**




భారత కమ్యూనిస్టు పార్టీ రాజపేట మండల సమితి సభ్యుల సమావేశం బాహుపేట వెంకటయ్య అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా సిపిఐపార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోరగాని సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందని అన్నారు దేశంలో రానున్న రోజులలో కమ్యూనిస్టులకే భవిష్యత్తు ఉంటుందని ప్రజలు చట్టసభల్లో కమ్యూనిస్టులు బలంగా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు సమాజంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరము సిపిఐ పార్టీ ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కమ్యూనిస్టులుగా ఎంపీటీసీ జడ్పిటిసిలుగా సర్పంచుల స్థానాలలో పార్టీ అభ్యర్థులను పోటీ చేయించి వారి గెలిపించుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర్ల లింగం, నాయకులు గంధముల రాజయ్య, ఒగ్గు కరుణాకర్, గొల్లూరి రాములు, జంగ అంజయ్య, జల్ల వెంకటయ్య, పాకల ఐలయ్య, వర్రెల పోచయ్య తదితరులు పాల్గొన్నారు .

## కాంగ్రెస్ బాకీ కార్డులను విడుదల చేసిన బిఆర్ఎస్

**మానకొండూర్: ప్రభాతవార్త :**

ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని, ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. గురువారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన కాంగ్రెస్ బాకీ కార్డులను మండల కేంద్రంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు తో కలిసి మాజీ ఎమ్మెల్యే రసమయి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్యారెంటీ లేని పార్టీ గ్యారెంటీ కార్డులను ఇంటింటికి పంపిణి చేసిందన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని 6 మండలాల జడ్పిటిసి స్థానాలు,6 ఎంపీపీల స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమని రసమయి జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు తాళ్ళపల్లి శేఖర్, నాయకులు సిద్ధం వేణు,ఉల్లెంగుల ఏకానందం,కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,రావుల రమేష్,గంప వెంకన్న,గంట మహిపాల్,పాశం అశోక్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మాతంగి లక్ష్మణ్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, శాతరాజు యాదగిరి, నియోజకవర్గంలోని పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా జిల్లా యంత్రాంగం

**– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరిత**

**– ఎంపిడిఓ కార్యాలయాల్లో కలెక్టర్ పరిశీలన**

**వేములవాడ, ప్రభాతవార్త:**



జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరిత తెలిపారు. వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, బోయినిపల్లి ఎంపిడిఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో ఏడు జడ్పిటిసి స్థానాలు, 65 ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లకు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపిడిఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్‌లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు. ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఎఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసిసి నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టీ టీంలను నియమించి, శిక్షణ పూర్తి చేశామని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దానికి సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశామని పేర్కొన్నారు. పిఓ, ఎపిఓలకు ఇప్పటికే ఒక విడత శిక్షణ ఇచ్చామని, మరో విడత ఇస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాబాయ్, ఆయా మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఎంపిఓలు ఉన్నారు.

## ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తున్న అధికారులు

**కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు ఇద్దరు నామినేషన్ దాఖలు**

**మోటకొండూర్ ,అక్టోబర్ 9, ప్రభాతవార్త:**



మోటకొండూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా జెడ్పీటీసీ,ఎం పీ టీ సీ ఎన్నికల నోటిఫికేషన్ అధికారులు ఉదయం విడుదల చేశారు. ఒక్క స్పెషల్ ఆఫీసర్, ముగ్గురు రిటర్నింగ్ అధికారులను నియమించారు. తొలివిడత ఎన్నికల నామినేషన్ల పర్వం ప్రారంభమైంది.మండల పరిషత్ కార్యాలయంలో అధికా రులు నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ కాటపల్లి అభ్యర్థి పచ్చిపట్ల మదర్ గౌడ్ నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీటీస మాటూరు అభ్యర్థిగా మంతపురి నరేందర్ నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నరసింహారావు, రిటర్నింగ్ అధికారులు హేమంత్ కుమార్, మహేష్ రెడ్డి, రమాదేవి, ఎంపీడీవో ఇందిరా, ఎంపీ ఓ చంద్రశేఖర రావు, స్థానిక ఎస్సై అశోక్, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ సెక్రటరీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు

**తుర్కపల్లి ,అక్టోబర్ 9, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గురువారం గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ స్వరాజ్యం మాట్లాడుతూ గర్భవతులు తీసుకోవలసిన ఆహారము,జాగ్రత్తలు గురించి వివరించారు. పుట్టిన పిల్లలకు ముర్రుపాలు చాలా ముఖ్యమైనవని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, మున్నిసా బేగం ,అంగన్వాడి టీచర్లు నారా భాగ్య,పలుగుల సరిత, తోట భాగ్యలక్ష్మి, మండలంలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం

**ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే శాడ వెంకటరెడ్డి**

**శంకరపట్నం, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో గురువారం సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మె ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శాడ వెంక రెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నారని బడుగు బలహీన వర్గాలకు ఏలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన ఉండి సంక్షేమ ధ్యేయంగా ప్రజలకు అండగా నిలుస్తుందని చెప్పారు. అనంతరం స్థానిక ఎన్నికల్లో జడ్పిటిసి, ఎంపిటిసి పోటీ చేసే స్థానాలపైన సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాండం పూత పద్ధతితో పత్తి పంట రక్ష

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట, ప్రభాతవార్త: కాండం పూత పద్ధతితో పత్తి పంట రక్షణ కలుగుతుందని వ్యవసాయ విద్యాలయ విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో గురువారంపత్తి పంటలో చీడపీడల నియంత్రణపై వ్యవసాయ విద్యార్థులు కాండంపూత పద్ధతిపై గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. సాగులో రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తూ, పంటలో కీటకాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు ఈ పద్ధతి ఎంతగానో దోహదపడుతుందని విద్యార్థులు రైతులకు వివరించారు. కాండంపూత పద్ధతి ద్వారా పేనుబంక, పచ్చదోమ, తెల్లదోమ వంటి హానికర చీడపీడలను నియంత్రించవచ్చుని, అలాగే మేలు చేసే కీటకాలకు హాని కలగదని తెలిపారు. రైతులు ప్రదర్శనలో ప్రత్యక్షంగా పాల్గొని పద్ధతిని ఆసక్తిగా వీక్షి ంచారు. స్థానిక రైతులు ఈ విధానాన్ని తమ పొలాల్లో అనుసరించాలన్న ఆసక్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు సాయి తేజ, వ్యవసాయ విద్యాలయ విద్యార్థులు మహేష్, ఆదిత్య, మనోజ్, అభిక్షి త్, ఆదిత్య, సిద్ధార్థ లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలములోని గాలిపల్లి పల్లె దవాఖానను జిల్లా వైద్యాధికారి రజిత గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.అన్ని రికార్డులను పరిశీలించారు.అధికారి మాట్లాడుతూ పల్లె దవాఖాన లో అందించే 12 రకాల ఆరోగ్య సేవలు ప్యాకేజీలను మరియు పాయింట్ ఆఫ్ కేర్ కింద 14 రకాల రక్త మూత్ర పరీక్షలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదే విధంగా సీజనల్ వ్యాధులు అరికట్టడంలో భాగంగా ప్రతి పల్లె దవాఖాన మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని మరియు జిల్లాలో ప్రారంభించిన కొత్త ఎన్ సి డి స్క్రీనింగ్ ని ప్రజలందరూ సహకరించి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.నీటి నిల్వ ఉండకుండా ప్రతీ మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే కార్యక్రమాల్లో ప్రజలందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వ్యక్తి గత శుభ్రత పాటించాలాన్నారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని,పరిశుభ్రతే ఆరోగ్యానికి ఆయుధం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనేషన్ వైద్యాధికారి డాక్టర్ సంపత్ కుమార్, ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి రామకృష్ణ, జిల్లా టీబీ మరియు ఎన్సి వి బిడిసి ప్రోగ్రాం అధికారి అనిత,ఇల్లంతకుంట వైద్యాధికారి జీవనజ్యోతి,పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ కట్ట రమేష్, వి సి సి ఎం మేనేజర్ నవీన,ఏ ఎన్ ఎం కవిత,ఆశాలు భారతి,లక్ష్మీ ్మ, సరిత,అనిత, సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత జౌళి శాఖ కార్యాలయాన్ని కార్మికులకు అందుబాటులో తేవాలి

**సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ**

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త*



: చేనేత జౌళి శాఖ కార్యాలయాన్ని కార్మికులకు అందుబాటులో సిరిసిల్లలో ఏర్పాటు చేయాలని సిఐటియు పవర్లు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా సమకృత కార్యాలయంలోని చేనేత జౌళి శాఖ ఏడికి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలో వివిధ రంగాలపై ఆధారపడి పనిచేస్తున్న వేదలాదిమంది కార్మికులకు చాలా సంవత్సరాలుగా సిరిసిల్ల బి.వై. నగర్ లో అందుబాటులో ఉండి సేవలందించిన జిల్లా చేనేత జౌళి శాఖ కార్యాలయాన్ని కలెక్టరేట్ సముదాయంలోకి మార్చడం వలన కార్మికులు వివిధ సంక్షేమ పథకాలు , సమాచారం కోసం లేదా ఏదైనా పని నిమిత్తం కలెక్టరేట్ లోని చేనేత జౌళి శాఖ కార్యాలయానికి వెళ్లాలంటే కార్మికులకు దూర భారంతో పాటు ఆర్థిక భారం, కొంత సమయం పని కూడా కోల్పోయి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్పిన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిరిమల్ల సత్యం , ఉడుత రవి , గుండు రమేష్ , ఎక్కల్ దేవి జగదీష్ , బాస శ్రీధర్ , స్వర్గం శేఖర్ , పత్తిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని జడ్పీ వైస్ చైర్మన్ వేణు పేర్కొన్నారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి అధ్యక్షతన గురువారం బాకీ కార్డును విడుదల చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి రావాలని దురుద్దేశ్యంతో 420 హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని కొరారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి రాజిరెడ్డి, నాయకులు కేతిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి,ఒగ్గు నర్సయ్య యాదవ్,కట్ట వెంకట్ రెడ్డి,ఉడుతల వెంకన్న,కముటము రాములు,బిల్లవేని పర్శరాం, సత్యనారాయణరెడ్డి,తడ్కపెల్లి భూమయ్య,సాదుల్,ర్యాగటి రమేష్,తిరుపతి రెడ్డి,ముత్తారెడ్డి,ఆరే కొమురయ్య,పర్శరాం,పొన్నం పర్శరాం,సావనపెల్లి అనీల్,కేషవేని శ్రీనివాస్,పాశం రాజు,కళావతి,కొమ్ము కనకయ్య,ఏనుగుల బుచ్చిరెడ్డి,పట్నం శ్రీనివాస్, ఐలయ్యయాదవ్,ప్రశాంత్, మహంకాళి బాబు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలి

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.**

ధర్మపురి, ప్రభాతవార్త.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల హామీల అమలుపై ప్రజలందరూ ప్రభుత్వాన్ని నిలదీయాలని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు.

## ఆర్డీవో కార్యాలయ సామాగ్రిని జప్తి చేసిన జగిత్యాల కోర్టు

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*





జగిత్యాల ఆర్డీవోకార్యాలయంలోని సామాగ్రిని కోర్టు ఆదేశాలతో గురువారం జప్తు చేశారు.రైల్వే లైను కోసం తీసుకుభ్నూములకు రైతులకు పరిహారం చెల్లించకపోవడంతోకోర్టు సీరియస్ అయింది. పెద్దపల్లి-నిజామాబాద్ రైల్వేలైన్ కోసం జగిత్యాల పరిధిలో రైతుల నుంచి సుమారు100 ఎకరాల భూమిని 23 ఏళ్ల క్రితం ప్రభుత్వంస్వాధీనం చేసుకుంది. ఎకరాకు లక్ష 30 వేరూపాయలు చొప్పున రైతులకు నష్టపరిహారం అప్పటిప్రభుత్వం చెల్లించింది. అయితే విలువైన భూములుకావడంతో రైతులు నష్టపోతున్నామని సివిల్ కోర్టునుఆశ్రయించారు. దీంతో 2010లో సివిల్ కోర్టు రైతులకుఎకరాకు 10 లక్షల నష్టపరిహారం అందించాలనిఅధికారులకు ఆదేశించారు. ఈ క్రమంలో ఆర్డీవోహైకోర్టును ఆశ్రయించగా విచారణ జరిపిన్యాయస్థానం 2014లో ఎకరాకు 15 లక్షనష్టపరిహారం ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్నిఆదేశించింది. మరోసారి ఆర్డీవో ప్రభుత్వం తరఫు2018లో సుప్రీంకోర్టుకు వెళ్ళగా సర్వోన్నన్యాయస్థానం సివిల్ కోర్టు ఉత్తర్వుల మేరకు ఎకరాకు10 లక్షల నష్టపరిహారం తో పాటు ఇతరత్రా చార్జీలనురైతులకు నష్టపరిహారంగా ఇవ్వాలని స్పష్టం చేసింది. ఇంతవరకురెతులకుపూరిస్థాయిలో ప్రభుత్వం నష్టపరిహారం దుకపోవడంతో బాధిత రైతులు కోర్టును ఆశ్రయించగా ఆగ్రహం వ్యక్తం చేసిన సివిల్ కోర్టు గురువారం జగిత్యాల ఆర్డిఓ కార్యాలయంలోని సామాగ్రిని జప్తి చేసి తరలించుక పోయినారు.

## నిలిచిన నియమకాలు, బదిలీలను వెంటనే పూర్తి చేయాలి

**ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

*గోదావరిఖని, ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల కోడ్‌తో సింగరేణిలో నిలిచిన నియామకాలు, బదిలీలను వెంటనే పూర్తి చేయాలని యాజమాన్యాన్ని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు యాజమాన్యానికి ఒక లేఖ పంపారు. కోర్టు ఎన్నికల కోడ్‌పై విధించిన ఆంక్షలకు స్టే ఇచ్చిన నేపథ్యంలో డిపెండెంట్ ఉద్యోగుల వారసులు మెడికల్ పూర్తి చేసుకొని నియామక పత్రాల కోసం ఎదురు చూస్తున్న 373 మందికి వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, ఎంజీటీ మేనేజ్మెంట్ ట్రైనీల, అండర్ మేనేజర్లు నియామక పత్రాలను వెంటనే అందజేయాలని, గత మెడికల్ బోర్డులో అన్‌ఫిట్ కానీ ఉద్యోగులకు రివ్యూ బోర్డు ఏర్పాటు చేసి త్వరితగతిన పునఃపరిశీలన జరపాలని, అలాగే రెగ్యులర్ మెడికల్ బోర్డులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. మారు పేర్ల సమస్యలను పరిష్కరించి, డిస్మిస్ అయిన కార్మికులకు వన్ టౌన్ సెటిల్మెంట్ కింద అవకాశం కల్పించాలని, అలాగే పెండిరగ్‌లో ఉన్న విజిలెన్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా నిలిచిపోయిన అంతర్గత బదిలీ విధానాన్ని పాత పద్ధతిలోనే మళ్లీ అమలు చేయాలని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈ అంశాలపై నేడు సింగరేణి సిఅండ్ఎండితో సమావేశమై చర్చించనున్నట్లు తెలిపారు.



## స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలి

*తుంగతుర్తి. అక్టోబర్ 9.9 ప్రభాతవార్త*



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతోందని అందుకు నిరసనగా బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇంటింటికి బాకి కార్డుల కార్యక్రమం చేపట్టిందని మాజీ శాసనసభ్యుడు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మోసపూరిత మాటలతో పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు .మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు ఏమయ్యాయి అని కల్యాణలక్ష్మి ౹ లో తులం బంగారం ఏమైందని విద్యార్థులకు ఇస్తానన్న స్కూటీలు ఎక్కడ పోయాయని కూలీల సంక్షేమం కోసం ఇస్తానన్న పెన్షన్ ఏమైంది అని ఆయన ప్రశ్నించారు. ఆరు పథకాలు అమలు చేస్తామని గొప్పలు చెప్పిన రేవంత్ రెడ్డి నేడు ఏ ఒక్క పథకాన్ని కూడా సక్రమంగా అమలు చేయలేకపోతున్నాడని ఇది ప్రజా సంక్షేమ పాలన కాదని ప్రజా సంక్షోభ పాలన అని అన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం వారు కూడా సుఖంగా లేరని రైతులను నట్టేట ముంచారని అన్నారు .రాష్ట్ర ముఖ్యమంత్రిగా అభివృద్ధి పనులు చేయాల్సింది పోయి బిఆర్ఎస్ పార్టీని దుమ్మెత్తి పోయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగిన నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వం చేపడుతున్న వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. నియోజకవర్గంలోని 90 వేల ఇండ్లకు బాకీ కార్డులను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు .అందుకుగాను ఒక లక్ష కార్డులను సిద్ధం చేశామని కిషోర్ కుమార్ అన్నారు. రానున్న కాలంలో ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్న పలువురు మాజీ ఎమ్మెల్యే ని కలిసి తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు ,మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మాజీ ఎంపీపీ కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్ ,తుంగతుర్తి పట్టణ శాఖ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్ గౌడ్, తునికి సాయిలు. గుండ గాని దుర్గయ్య. దొంగరి శ్రీనివాస్ పూర్ణ నాయక్, గోపగాని వెంకన్న లతోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగరాజు కవిరాజుల కుటుంబాలను పరామర్శించిన యువ ఉద్యోగులు



*తిరుమలగిరి అక్టోబర్ 9 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం లో ఇటీవల బైక్ ప్రమాదంలో మృతి చెందిన వేముల నాగరాజు, కవిరాజుల మృతికి సంతాపం తెలియజేస్తూ, వారి దశదినకర్మ ఖర్చులకు గాను (10వ రోజు దినాలు) సహాయంగా, మాలిపురం గ్రామ యువత,ఉద్యోగులు, వ్యాపారులు మరియు ఉద్యోగ విరమణ పొందిన వారి తరపున యాభై మూడువేల రూపాయలను మృతుల తండ్రి వేముల దేవయ్య కు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రసాద్ యాదగిరి వెంకన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ తిని ఆరుగురికి అస్వస్థత


*పెన్ పహాడ్, అక్టోబర్ 9( ప్రభాతవార్త )*



చికెన్ తిని ఆరుగురికి తీవ్ర అస్వస్థత గురైన సంఘటన మండల పరిధిలోని దూపాడు గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు కత్తి ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం 04/10/2025 శనివారం బాధితుడు కత్తి ఉపేందర్ తన మనవడి 21వ రోజు వేడుక చేసుకుందామని మండల కేంద్రం అయినా పెన్ పహాడ్ లో క్వాలిటీ చికెన్ సెంటర్ వద్ద 06 కేజీల చికెన్ తీసుకుని వెళ్లి చిన్న శుభకార్యం నిర్వహిస్తుండగా భోజనం చేసిన గంట తర్వాత వారి కుటుంబ సభ్యులకు స్వల్పంగా వాంతులు అవుతుంటే మామూలు వాంతులు అని పట్టించుకోలేదు. తెల్లవారుజాము నుండి విపరీతంగా వాంతులు విరోచనాలు అవుతుంటే సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో ముగ్గురిని అడ్మిట్ చేశారు. ఇద్దరు చిన్నారులను ఒక ప్రైవేట్ హాస్పిటల్లో అడ్మిట్ చేశారు. మరో మహిళను మరో ప్రైవేట్ హాస్పిటల్లో అడ్మిట్ చేశారు. బాధితుడు చికెన్ సెంటర్ నిర్వాహకుని ప్రశ్నించగా నిర్లక్ష్య సమాధానం చెబుతున్నాడని ఆయన అన్నారు. డాక్టర్లు ఇచ్చిన రిపోర్టు ప్రకారం చికెన్ తినడం వల్లనే అస్వస్థత గురయ్యారని ఆయన అన్నారు. క్వాలిటీ చికెన్ సెంటర్ పై అధికారులు చర్యలు తీసుకొని. ప్రజల ప్రాణాలను రక్షించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## భౌతిక శాస్త్రం లో డాక్టరేట్ పొందిన కోడూరు వ్యవసాయ బిడ్డ

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 09(ప్రభాత వార్త )*



జాజిరెడ్డిగూడెం మండలం కోడూరు గ్రామానికి చెందిన కోమటిరెడ్డి దామోదర్ రెడ్డి భౌతిక శాస్త్రంలో తమిళనాడు రాష్ట్రంలోని యస్ ఆర్ ఏం విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ డిగ్రీని పొందారు. ఇతను సాధారణ వ్యవసాయ కుటుంబంలో కోమటిరెడ్డి నర్సిరెడ్డి ఊర్మిళ దంపతులకు పుట్టారు. తన యొక్క పీహెచ్డీ థీసిస్ ను డాక్టర్ శివ పర్యవేక్షణలో లీడ్ ఫ్రీ మాగ్నెటో ఎలక్ట్రిక్ కంపోజిట్స్ ఫర్ ఎనర్జీ అప్లికేషన్స్ అనే అంశంపై పరిశోధనలు చేసి కావాల్సిన అంశాలు రచించి అద్భుతంగా ప్రెజెంట్ చేసినందుకు అరుదైన గౌరవం దక్కింది. ఈ పరిశోధన ఇంధన అనువర్తనాల కోసం సీసం రహిత మాగ్నెటో ఎలక్ట్రిక్ సమ్మేళనలపై కేంద్రీకృతమై వుంది. ఇది ఆధునిక శాస్త్రీయ పరిశోధనలో ప్రముఖంగా నిలుస్తుందని యూనివర్సిటీ ప్రొఫెసర్స్ పేర్కొన్నారు. ఈ పరిశోధన ఫలితాలను ప్రముఖ పత్రికలలో ఆర్టికల్స్ గా ప్రచురించారు. ఈ పరిశోధన మూలంగా యూనివర్సిటీకి ప్రపంచ గుర్తింపు వస్తుందని అతనిని ఛాన్సిలర్, ప్రొఫెసర్స్ అభినందించారు.దామోదర్ రెడ్డి అంకితభావాన్ని, కఠోర శ్రమను డాక్టర్ శివ కొనియాడారు. ఈ సందర్భంగా తమ కొడుకు సాధించిన అరుదైన ఘనతకు తల్లిదండ్రులు, గ్రామ వాసులు, మిత్రులు, చిన్న నాటి స్నేహితులు, బంధువులు, కుటుంబసభ్యులు అభినందించారు.

# మెరుగైన ఆరోగ్యం కోసం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికడదాం

యామ ప్రభాకర్.

*సూర్యాపేట, అక్టోబర్09, ప్రభాతవార్త:*



మెరుగైన ఆరోగ్యం కోసం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికడదామని ప్రముఖ వ్యాపారవేత్త, సుమన్ మెడికల్ స్టోర్ అధినేత యామ ప్రభాకర్ అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం బాల భవన్ లో ప్లాస్టిక్ పై విద్యార్థులకు అవగాహన కల్పించి క్లాత్ సంచులను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ శుభకార్యములకు వచ్చిన బంధువులు,స్నేహితులకు క్లాత్ తో తయారుచేసిన సంచులను పంపిణీ చేయడం వల్ల వచ్చే తరాన్ని కాపాడుకోవచ్చన్నారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యం భయంకరమైన స్థాయిలోకి చేరుకుంది. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ సంచుల వల్ల పర్యావరణంపై కలిగే హానికరమైన ప్రభావాలపై అవగాహన పెంచి వీటి వాడకాన్ని తగ్గించేందుకు అందరూ కృషి చెయ్యాలన్నారు.ఇది ముఖ్యంగా సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ బ్యాగులకు బదులుగా పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడంపై దృష్టి పెడుతుందని ప్రస్తుతం మనం ఉపయోగిస్తున్న అన్ని ప్లాస్టిక్లు పర్యావరణ సవాళ్లను కలిగిస్తుండగా, వాటిలో ముఖ్యంగా ప్లాస్టిక్ సంచులు ఎక్కువ ఆందోళనకు కారణమవుతున్నాయని తెలిపారు. ఈ సంచులు వాతావరణ కాలుష్యంలో ప్రధాన పాత్రను పోషిస్తున్నాయి.మనం రోజూ విరివిగా వినియోగిస్తున్న ప్లాస్టిక్ పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్,బండి రాధాకృష్ణారెడ్డి, వీరునాయుడు,అరుంధతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి కార్పోరేషన్ చైర్మన్‌ను కలిసిన

.కురుపాటి గణేష్



*చండూరు,9అక్టోబర్,ప్రభాతవార్త:*

హైదరాబాద్ మాసబ్ట్యాంక్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు,కార్పోరేషన్ చైర్మన్ నాగరి ప్రీతమ్‌ను గురువారం కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## బాకీ కార్డులు చూయించి కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయండి

*మద్దిరాల/ అక్టోబర్9:ప్రభాత వార్త:*



తెలంగాణ రాష్ట్రంలో మాయ మాటలు చెప్పి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని ఇంటింటికి తిరిగి బాకీ కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని కార్యకర్తలకు నాయకులకు దిశ నిర్దేశం చేశారు ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని రాష్ట్రంలో ప్రజలు గోస పడుతున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎస్ ఎ రజాక్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి దామెర్ల వెంకన్నవడ్డానం మధుసూదన్ రావు నాగరాజు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు